
త్వరలో గండిగూడెం ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd




మానసిక, శారీరక ఒత్తిళ్ల నుండి మానవాళికి రక్ష యోగ

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 174 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- శనివారం 21 జూన్ 2025

## కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరాం

- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



## బలమైన అభివృద్ధి దిశగా బీహార్ పయనం

☛ఆటవిక రాజ్యం నుంచి బీహార్‌ను బయటపడేశాం☛55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ రోడ్లు వేశాం ☛1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్, 26 కోట్ల మందికి మంచినీటి సరఫరా☛పేదలకు మరో మూడుకోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తాం☛మళ్లీ ఆటవిక రాజ్యాన్ని రాకుండా అడ్డుకోవాలి☛బీహార్ పర్యటనలో ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు



**పాట్నా, 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** బీహార్‌ను ఆటవిక రాజ్యంలోకి నెట్టిన ఘనత కాంగ్రెస్, ఆర్జేడీలదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు ఎన్డీయే హయాంలో బీహార్ బలమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. బీహార్‌లోని సివాన్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బిహార్‌లో తాజాగా మరోసారి పర్యటించిన మోదీ.. కాంగ్రెస్, ఆర్జేడీ కూటమిపై నిప్పులు చెరిగారు. బిహార్‌ను 'లైసెన్స్ రాజ్' సుదీర్ఘ కాలం పేదరికంలోనే ఉంచిందని, ఇందులో దళితులే అతిపెద్ద బాధితులుగా మారారని ఆరోపించారు. రాష్ట్రంలోని సివాన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆయన.. ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు. ఎన్డీయే హయాంలో సాధించిన కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని,

మిగతావి 2లో

## ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే...

☛వారిని ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర
☛ఇంగ్లీష్ ఒక వారదిలాంటి భాష మాత్రమే..
☛అమిత్ షా వ్ఆయఖ్యలకు ఎక్స్ వేదికగా రాహుల్ కౌంటర్



**న్యూఢిల్లీ,జూన్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఇంగ్లీష్ మాట్లాడే వాళ్లు త్వరలోనే సిగ్గుపడాల్సి వస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ శుక్రవారంనాడు తప్పుపట్టారు. దేశంలోని పేద పిల్లలను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని అన్నారు. 'ఇంగ్లీష్ అనేది డ్యామ్ కాదు, ఒక బ్రిడ్జి. ఇంగ్లీష్ అంటే సిగ్గు కాదు, పవర్. ఇంగ్లీషు అనేది ఒక చైన్ కాదు, చైన్‌లను బ్రేక్ చేసే పరికరం. ఇండియాలోని పేద పిల్లలు ఇంగ్లీష్ చదువుకోవడం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు

మిగతావి 2లో



## విశాఖ చేరుకున్న ప్రధాని మోడీ

- విమానాశ్రయంలో గవర్నర్, చంద్రబాబు స్వాగతం

**విశాఖ,జూన్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం విశాఖకు చేరుకున్నారు. అంతర్జాతీయ యోగాలో పాల్గొనేందుకు ఒడిశా నుంచి నేరుగా విశ్వాఖకు వచ్చారు. విమానాశ్రయంలో ఆయనకు గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు,

మిగతావి 2లో

## బనకచర్లపై ఏపి సిఎంతో చర్చలకు సిద్ధం

☛జలవివాదాల పరిష్కారానికి ముందుంటాం
☛ఎపితో కలసి వెళ్లాలన్నదే మా సిద్ధాంతం
☛ఇరు రాష్ట్రాల మధ్య వివాదాలు కోరుకోవడం లేదు
☛23న కేబినేట్‌లో చర్చించి ఎపిని చర్చలకు ఆహ్వానిస్తాం
☛బిఆర్ఎస్ హయాంలోనే బనకచర్ల కోసం జీవోలు
☛ఆనాడు మాట్లాడని హరీష్ ఇవ్వాళ మాట్లాడడంలో అర్థం లేదు
☛ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో సిఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ,జూన్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రస్తుత ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే.. తెలంగాణ, ఎపి ఒకరికొకరు చెప్పుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతో సిఎం రేవంత్ చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విభజన చట్టం ప్రకారం గతంలో సిఎంల స్థాయిలో చర్చలు జరిపామని, అనేక అంశాలను చర్చించామని పేర్కొన్నారు. బనకచర్లపై కూడా తమతో చర్చించి ఉంటే బాగుండేదని అన్నారు. తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దని తెలిపారు. తెలంగాణకు పైన, కింద ఉన్న

మిగతావి 2లో

## బండి సంజయ్‌కు కోర్టులో ఊరట



## యోగాతో యోగ్యత వస్తుంది

- ఎల్బీ స్టేడియం యోగాలో వెంకయ్య నాయుడు
- కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు



## పోలవరంతో భద్రాచలం మునక

☛రాముడు తెలంగాణలో..భూములు ఎపిలో...☛ఎపిలో కలిపిన ఐదూళ్లు వెంటనే వెనక్కి ఇచ్చేయాలి☛తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్




**హైదరాబాద్,జూన్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** పోలవరం నిర్మాణంతో భద్రాచలం పూర్తిగా మునిగిపోవడం ఖాయమని, అందుకే తాము పోలవరం ప్రాజెక్టు నిర్వహణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యతిరేకించామని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అప్పట్లో తాము సుప్రీంకోర్టుకు వెళ్లి ఆపే ప్రయత్నం చేసినా ప్రాజెక్టు ఆగలేదని తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణకు ముంపుపై శుక్రవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన గ్రామాల్లో ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని, పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు. పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిందన్నారు.ఏపీలో కలిపిన పురుషోత్తపట్నంలో భద్రాచలం రాములవారి

మిగతావి 2లో



## ఐదు రోజుల్లో రూ.7,310.59 కోట్లు విడుదల

- ఏడెకరాల వరకు ఉన్న వారికి నిధులు జమ

**హైదరాబాద్, 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో రైతుభరోసా పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లో పెట్టుబడి సాయం నిధుల జమ కొనసాగుతోంది. ఏడెకరాల వరకు ఉన్న వారికి శుక్రవారం నిధులు జమ అయ్యాయి.

మిగతావి 2లో

## కెసిఆర్ హయాంలో మరో అక్రమం

☛సిఎం, మంత్రుల ఆదాయ పన్ను చెల్లింపులు
☛ప్రత్యేకంగా 917 జీవో విడుదల



## ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే...

(మొదటి పేజీ తరువాయి)

ఇష్టం లేదు. వాళ్లను ప్రశ్నించేవారు ఉండకూడదని వారు కోరుకుంటున్నారు. తమతో సమానంగా ఎదగడం కూడా వారికి ఇష్టం లేదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రతిరోజూ ఇంగ్లీష్ మాట్లాడవద్దని,హిందీలో మాట్లాడమని చెబుతుం టారని, అయితే ఆర్ఎస్ఎస్, బీజేపీలోని పిల్లల మాత్రం ఇంగ్లీషు విద్యకు వెళ్తుంటారని, దీని వెనుక కారణమేమిటని రాహుల్ ప్రశ్నించారు. ఎందుకంటే పేద పిల్లలు బోర్డ్ రూముల్లోకి ఎంటర్ కారాదని, అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలు రాకూడదని వారు కోరుకుంటున్నారని అన్నారు. వాళ్లు ఇంగ్లీషు స్కూళ్లకు వెళ్లి కాంటాక్టులు పెంచుకుంటారని, పేద పిల్లలకు మాత్రం తలుపులు మూసేస్తారని ఆక్షేపణ తెలిపారు.సాధికారతకు మాతృభాషతో పాటు ఇంగ్లష్ చాలా అవసరమని, ఇంగ్లీష్ విద్య విద్యార్థులకు ఆత్మవిశ్వా సాన్ని, ఉపాధిని కల్పిస్తుందని రాహుల్ అన్నారు. దేశంలోని ప్రతి భాష ఆత్మవంటిదని, సంస్కృతి, నాలెడ్జికి ప్రతీక అని అన్నారు. భాషాభివృద్ధి జరగాలని, అదే సమయంలో ప్రతి ఒక్క పిల్లవాడికి ఇంగ్లీష్ బోధించాలని అన్నారు. అప్పుడే ప్రపంచంతో భారత్ పోటీ పడగలుగుతుందని, ప్రతి ఒక్క పిల్లవాడు సమానావకాశాలు పొందగలడని రాహుల్ స్పష్టం చేశారు. తన ఎక్స్ అకౌంట్‌లో హిందీ భాషలో రాహుల్ గాంధీ ఈ పోస్టు చేశారు. ప్రతి భారతీయ భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయని, వాటిని ఆదరించాలని, అదే సమయంలో ప్రతి చిన్నారికి ఇంగ్లీష్ భాషను నేర్పాలన్నారు. ప్రపంచంతో పోటీపడాలంటే ఇండియాకు ఇదో మార్గమని, ఇది ప్రతి పిల్లవాడికి సమాన అవకాశం కల్పిస్తుందన్నారు.

## విశాఖ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. శనివారం విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి ఐఎన్ఎస్ డేగాకు చేరుకుని, అక్కడ నుంచి నౌకాదళ అతిథిగృహానికి వెళ్లి రాత్రికి అక్కడే బసచేస్తారు. 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయం ఆర్కే బీచ్‌లో నిర్వహించే యోగాసనాల్లో పాల్గొంటారు. కార్యక్రమాలు ముగిసిన తర్వాత ఉదయం 11.50 గంటలకు ఢిల్లీకి తిరుగు పయనమవుతారని సమాచారం.

## బండి సంజయ్‌కు కోర్టులో ఊరట



**హైదరాబాద్,జూన్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర హైకోర్టులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు స్వల్ప ఊరట లభించింది. తనపై నమోదైన నాలుగు కేసులు కొట్టివేయాలని బండి సంజయ్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను శుక్రవారం విచారణ చేపట్టిన ధర్మాసనం తదుపరి విచారణను జూలై 14వ తేదీకి వాయిదా వేసింది. దీంతో పాటుగా కోర్టుకు హాజరు నుంచి బండి సంజయ్‌కు మినహాయింపు ఇచ్చింది.కాగా, 2021 నవంబర్ 15వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అనుమతి లేకుండా భారీ వాహనాలతో ర్యాలీ నిర్వహించారని ఎన్నికల అధికారి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉండగా, ఇటీవల హైకోర్టు కొట్టివేసింది. కాగా సూర్యపేట జిల్లా పెన్‌పహడ్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై నమోదయిన కేసు న్యాయస్థానం కొట్టివేసిన విషయం విధితమే. ఈక్రమంలోనే మిగిలిన కేసులు కొట్టివేయాలని హైకోర్టులో బండి సంజయ్ పిటిషన్ దాఖలు చేశారు.

## ఐదు రోజుల్లో రూ.7,310.59 కోట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులకు పెట్టుబడి సాయం అందుతోంది. ఐదో రోజు శుక్రవారం 7 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ అయ్యాయి. అందుకోసం ప్రభుత్వం మరో రూ.905.89 కోట్లు విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేవలం ఐదు రోజుల్లో రూ.7,310.59 కోట్లు విడుదల చేశామని వెల్లడించారు. ఇప్పటి వరకు 65.12లక్షల మంది రైతులకు రైతు భరోసా సాయం అందిందన్నారు. విస్తీర్ణంతో సంబంధం లేకుండా సాగుభూమికి సాయం అందజేస్తామని స్పష్టం చేశారు.



## బలమైన అభివృద్ధి దిశగా బీహార్ పయనం

(మొదటి పేజీ తరువాయి)

26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు. పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజలే తన కుటుంబ సభ్యులనీ, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తామని, వారి కోసం రేయింబవళ్లూ శ్రమిస్తామని, తమ కల నిజమయ్యేంత వరకూ విశ్రాంతి తీసుకునేది లేదని చెప్పారు. 'బిహార్‌ను ఎన్డీయే అభివృద్ధి చేస్తుందనడానికి మర్హౌరా రైలు ఫ్యాక్టరీ ఓ ఉదాహరణ. ఇప్పుడు ఆఫ్రికాలోనూ బిహార్‌కు ప్రశంసలు వస్తాయి. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు పట్టించుకోని సరన్ జిల్లాలోనే ఈ రైల్వే ప్రాజెక్టు కొనసాగుతోంది. తయారీ, ఎగుమతుల్లో ఈ జిల్లా ఇప్పుడు ప్రపంచ పటంలో స్థానం సంపాదించుకుంది. బిహార్ అభివృద్ధిని సుదీర్ఘకాలంగా 'జంగిల్ రాజ్' అడ్డుకుంది. కానీ, ఇప్పుడు బిహార్‌లో తయారైన ఇంజిన్ ఆఫ్రికన్ రైలుకు శక్తినిస్తుంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అని మా ప్రభుత్వం చెబుతుంటే.. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు మాత్రం 'పరివార్ కా సాత్' అంటూ వారి కుటుంబ శ్రేయస్సుకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో పేదరికానికి కాంగ్రెస్ 'లైసెన్స్ రాజ్' కారణమన్నారు. నేతల కుటుంబీకులు ధనవంతులు కాగా.. సామాన్యులు మాత్రం పేదలుగానే మిగిలిపోయారన్నారు. రానున్న రోజుల్లో మూడు కోట్ల ఇళ్లు నిర్మిస్తామన్నారు. ప్రజాసేవ చేయకుంటే తాను ప్రశాంతంగా నిద్రపోలేనని.. రాత్రి-పగలు ప్రజల కోసమే పని చేస్తానని వ్యాఖ్యానించారు. బీహార్ స్వాతంత్ర్య సమరయోధుల గడ్డ అని ప్రశంసించారు. భారతదేశం గ్లోబల్ పవర్‌గా ఎదగడంలో బీహార్ కీలక భూమిక వహిస్తోందని చెప్పారు. భారతదేశం శీఘ్రగతిన పురోగమిస్తుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, త్వరలోనే ప్రపంచలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలువనుందని వారు బలంగా నమ్ముతున్నారని చెప్పారు. సందర్భంగా పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ కింద 6,600 మంది లబ్ధిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవై-యూ లబ్ధిదారులకు తొలి విడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మర్హౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బనకచర్లపై ఎపి సిఎంతో చర్చలకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదని స్పష్టం చేశారు. కింది రాష్ట్రంగా ఎపికి హక్కులు ఉన్నాయంటున్నారు.. కానీ, అదే రకమైన హక్కులు తెలంగాణకు కూడా ఉంటాయని గుర్తు చేశారు. 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉందని తెలిపారు. అందులో బనకచర్లపై చర్చిస్తామని అన్నారు. ఒక అడుగు ముందుకేసి తామే ఎపిని చర్చలకు పిలుస్తామని పేర్కొన్నారు.మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు సపోర్టు కావాలని.. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలని రేవంత్ అన్నారు. విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉందని.. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు అని తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే అని స్పష్టం చేశారు. 2016, 2018లో ఎపి సర్కారు రెండు జివోలు ఇచ్చిందని.. జివోల ఆధారంగా వ్యాప్కోస్ 150 పేజీల నివేదిక ఇచ్చిందని అన్నారు. గోదావరి-పెన్నా అనుసంధానంలో బనకచర్ల ఒక భాగమని పేర్కొన్నారు. 86 రోజుల్లో 400 టిఎంసిలు తరలించేలా బనకచర్లను డిజైన్ చేశారని.. గోదావరిలో 968 టిఎంసిలు వాడే వెసులుబాటు తెలంగాణకు ఉందని.. కేటాయించింది వాడుకునేందుకు అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. అందుకే ఈ వివాదమని.. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిదని.. వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదని అన్నారు.

## యోగాతో యోగ్యత వస్తుంది

- ఎల్బీ స్టేడియం యోగాలో వెంకయ్యనాయుడు
- కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు

**హైదరాబాద్,20 (పీసీడబ్ల్యూ న్యూస్):** యోగా చేస్తే యోగ్యులు అవుతారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. ఎల్బి స్టేడియంలో జరిగిన యోగా కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. మానసిక శక్తులను ఏకం చేసేది యోగా అని ప్రశంసించారు. విశ్వమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో, శాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ సంకల్పమని స్పష్టం చేశారు. యోగాకు మతం లేదు జాతి లేదని, యోగా మన జీవన విధానమని తెలియజేశారు. ప్రపంచంలోనే అద్భుత సాహసం ఆపరేషన్ సింధూర్ అని కొనియాడారు. ఒకే భూమి? ఒకటే ఆరోగ్యం కోసం యోగ అని అనే సంకల్పంతో ఈ ఏడాది యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని, మనమంతా ఇదే సంకల్పాన్ని తీసుకుని వసుధైవ కుటుంబ భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది యోగ మార్గాన్ని సాధన చేస్తూ ముందుకు సాగుతున్నారని, విదేశీయులంతా యోగ మార్గాన్ని తలకెత్తుకుని ముందుకు సాగుతుంటే, ఈ నేల మీద పుట్టిన మనం యోగ మార్గానికి ఇంకెంత గౌరవం ఇవ్వాలో ఒక్కసారి ఆలోచించు కోవాలని, యోగ మార్గాన్ని అనుసరించవలసిందిగా వెంకయ్య నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, వెంకయ్యనాయుడు..కిషన్‌రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ,



సినీనటులు కుష్బూ, మీనాక్షి చౌదరి హాజరయ్యారు.

## కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరాం

- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,20 (పీసీడబ్ల్యూ న్యూస్):** మాజీ ఎమ్మెల్సీ, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరామని, డీసీసీ పరిశీలకుడి నుంచి నివేదిక వచ్చాక స్పందిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. కొండా మురళి పరకాల సీటుపై రేవూరి ప్రకాశ్ రెడ్డిపై ఘాటు వ్ఆయఖ్యలు చేశారు. ఇకపోతే సంబంధం లేని పంచాయతీ ఎన్నికలపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడటం సరికాదని ఆయనకు సూచించినట్టు తెలిపారు. న్యాయస్థానంలో ఉన్న అంశంపై పొంగులేటి మాట్లాడటంపై తాను అభ్యంతరం వ్యక్తం చేసినట్టు వివరించారు. పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకు మాట్లాడిన మాటలే తప్ప వేరే ఉద్దేశం కాదని పొంగులేటి చెప్పినట్లు వివరించారు. న్యాయస్థానం తీర్పు తర్వాతనే పంచాయతీ ఎన్నికలు ఉంటాయని పీసీసీ అధ్యక్షుడు స్పష్టం చేశారు. మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా తమ పరిధిలో లేని అంశాలను మాట్లాడవద్దని సూచించారు. ఇతరుల శాఖల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేశారు. విధానపరమైన అంశాల విషయంలో పార్టీపరంగా చర్చించి, మంత్రి మండలిలో నిర్ణయం తీసుకున్న అంశాలపై మాట్లాడితే ఎలాంటి అభ్యంతరం ఉండదని వివరించారు. అలా కాకుండా అంతర్గతంగా మాట్లాడుకున్న అంశాలను మీడియాతో మాట్లాడవద్దని మాత్రమే తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో తానే అభ్యర్థిని అని అజహరుద్దీన్ మాట్లాడటంలో తప్పు లేదన్న మహేశ్‌కుమార్‌గౌడ్..




గతంలో పోటీ చేసినందున తిరిగి తననే పోటీలో నిలుపుతారన్న భావనతో చెప్పి ఉంటారని అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలన్న కృతనిశ్చయంతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు వివరించారు.

## పోలవరంతో భద్రాచలం మునక

(మొదటి పేజీ తరువాయి)

మాన్యం వెయ్యి ఎకరాలు ఉందని, ఆ వెయ్యి ఎకరాల దేవుడి మాన్యం ఆంధ్రాకు పోయిందన్నారు. దేవుడేమో తెలంగాణలో ఉన్నాడని.. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంత మవుతోందన్నారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా మని అన్నారు. పోలవరం ముంపుపై సంయుక్త సర్వే నిర్వహించాలని కవిత అన్నారు.ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గడ్ సీఎంలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఈ అంశాన్ని చర్చించాలని, ఐదు గ్రామాలను వెనక్కి తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి చేయాలని కవిత అన్నారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో కూడా ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. లేదంటే ఎప్పుడైనా భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయన్నారు. అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు. 2014లో ప్రధాని మోదీ మొట్ట మొదటి క్యాబినెట్ సమావేశంలో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్‌ను ఆమోదించి తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శించారు. ఆ ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారన్నారు. లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీకి అప్పజెప్పారని... బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని విమర్శించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అప్పుడే పార్లమెంటులో మేము గళమెత్తామన్నారు. కేసీఆర్ బంద్‌కు పిలుపుని చ్చినా కేంద్రానికి చీమకుట్టినట్టుగా లేదన్నారు. పోలవరం స్పిల్ వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసె క్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని, భద్రాచలం రామా లయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. పురుషో త్తమప ట్నం, గుండాల, ఎటపాక, కన్నాయిగూడెం, పిచుకులపాడు గ్రామపంచాయతీ లను వెనక్కి ఇవ్వాలి. 25న ప్రగతి ఎజెండా పేరిట 4 రాష్ట్రాల సీఎంలతో ప్రధానమంత్రి మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇస్తున్నట్లు ప్రకటించాలని కవిత డిమాండ్ చేశారు.

## మరోమారు సిట్ కార్యాలయానికి ప్రభాకర్ రావు

- సుదీర్ఘంగా విచారించిన అధికారులు

**హైదరాబాద్,జూన్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును శుక్రవారం కూడా సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. జూబ్లీహిల్స్ పీఎస్‌లోని సిట్ కార్యాలయంలో 8 గంటలకు పైగా ప్రశ్నించారు. ఇప్పటికే ఈనెల 9, 11, 14, 19 తేదీల్లో విచారించిన సిట్ అధికారులు .. శుక్రవారం నిందితులు.. సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా ప్రశ్నించినట్టు సమాచారం. విచారణలో ప్రభాకర్‌రావు సిట్‌కు పూర్తిగా సహకరించలేదని సమాచారం. కీలకమైన ప్రశ్నలకు సమాధానాలు దాటవేసినట్టు తెలుస్తోంది. దర్యాప్తునకు ప్రభాకర్‌రావు సహకరించడం లేదని సిట్ అధికారులు కోర్టుకు తెలిపే అవకాశముంది.

## కెసిఆర్ హయాంలో మరో అక్రమం

- సిఎం, మంత్రుల ఆదాయపన్ను చెల్లింపులు
- ప్రత్యేకంగా 917 జీవో విడుదల



**హైదరాబాద్,జూన్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ హయాంలో జరిగిన మరో అక్రమం వెలుగులోకి వచ్చింది. సలహాదారులకు సంబంధించిన ఐటి చెల్లింపును ప్రభుత్వ ఖజానానుంచే చేయడం బయటపడింది. ఆనాటి సిఎం కెసిఆర్ ఆదేశాలతో ప్రత్యేక జీవో విడుదల చేశారు. ఎక్కడైనా ఉద్యోగికి ప్రభుత్వం లేదా పనిచేస్తున్న సంస్థ జీతం ఇస్తుంది. దానిపై కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను విధిస్తుంది. కానీ కేసీఆర్ గవర్న్ మెంట్ లో ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులకు జీతం ఇవ్వడంతోపాటు వారు కట్టాల్సిన ఐటీని కూడా ప్రభుత్వమే కట్టడం హాట్ టాపిక్ గా మారింది. ఇందుకోసం బీఆర్ఎస్ అధినేత, అప్పటి సీఎం కేసీఆర్ సర్కారు ఏకంగా ఓ జీవోనే జారీ చేసింది. ఆ జీవోను రహస్యంగా ఉంచడం గమనార్హం. 2016 మార్చి 25వతేదీన జీఓ ఆర్టీ నంబరు 917 ను రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీని ప్రకారం ప్రజాధనంతో సీఎం, మంత్రుల ఐటీ చెల్లింపులకు ప్రజాధనాన్ని వెచ్చిస్తూనే ఉన్నారు. నిధుల కొరతతో నీరసించినా.. సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ మాత్రం ప్రభుత్వం కడుతూనే ఉంది. 2015-16 వ సంవత్సరానికి గాను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి సలహాదారులు, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆదాయపు పన్ను కింద రూ.22.51లక్షలు జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ చెల్లించింది. 2016వ సంవత్సరంలో అప్పటి సీఎం కేసీఆర్ ఆదాయపు పన్ను కింద రూ. 15.39 లక్షలు వెచ్చించారు.అప్పటి ప్రభుత్వ సలహాదారులు ఆర్ విద్యాసాగర్ రావు రూ.79 వేలు, ఏకే గోయల్ రూ.2.5 లక్షలు, ఎం రామ లక్ష్మణ్ కు రూ.93వేలు, బీవీ పాపారావుకు రూ.24వేలు, కేవీ రమణాచారికి రూ. రూ.27 లక్షలు, జీఆర్ రెడ్డికి రూ.75 వేలు, అప్పటి ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఐటీ చెల్లింపులకు రూ. 1.6 లక్షల ప్రజాధనాన్ని రాష్ట్రప్రభుత్వం వెచ్చించింది. ఇతర రాష్ట్రాల్లో్ సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ చెల్లింపులు ప్రజాధనంతో చేయడం లేదు. తెలంగాణలోనే ఇది ఇంప్లిమెంట్ కావడం గమనార్హం. మంత్రుల ఐటీ చెల్లింపులు చేయరాదని హర్యానా, మధ్య ప్రదేశ్, పంజాబ్, ఛత్తీస్ ఘడ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాలు నిర్ణయించాయి. దీంతో మంత్రులు, సీఎం వారి ఐటీని వారి సొంత డబ్బుతో చెల్లిస్తున్నారు. దీని వల్ల ప్రజాధనం వ్యర్థం కావడం లేదు. దీనిపై సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హైకోర్టులో పిల్ దాఖలు చేసింది

# దళితులపై అగ్రవర్ణాల మూకుమ్మడి దాడి దుర్మార్గ చర్య

- ఫిర్యాదుచేసిన కామేపల్లి పోలీసులు పట్టించుకోకపోవడం దారుణం
- దాడి చేసిన వారిపై అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలి
- మాదిగహక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, మాదిగ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టె గురుమూర్తి




**ఖమ్మం, జూన్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** దళితులపై అగ్రవర్ణాల మూకుమ్మడిదాడి దుర్మార్గచర్య అని, దాడిచేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని మాదిగహక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, మాదిగ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టె గురుమూర్తి డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్క్లబ్లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కామెపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో మాదిగ కులానికి చెందిన పేదలైన చిప్పలపల్లి అచ్చయ్య, పిచ్చయ్య అన్నదమ్ములకు 12.30ఎకరాల ఇనాం భూమిని ఇచ్చారు. అందులో కొంత భూమి అమ్ముకోవడం, కొంత ఆక్రమణకు గురికావడం జరిగిందని వారు ఆరోపించారు. అందులో చిప్పలపల్లి శ్రీనివాసరావు తన తండ్రికి ఇచ్చిన 34 కుంటల భూమిని జూన్ 14న ఉదయం 10గంటల సమయంలో బాగుచేసుకుంటుండగా మాదిగోడా మా భూముల పక్కన నీకు భూమి ఎక్కడుందిరా అంటూ పేరుతో నానా భూతులు తిడుతూ.. కులం తక్కవ నా కొడుకుల్లారా అంటూ అగ్రకులానికి చెందిన దమ్మాలపాటి సత్యం, దమ్మాలపాటి అచ్చయ్య, దమ్మాలపాటి చిన్న వెంకన్న, గుజ్జలపుడి రాంబాబు, పంతంగి శ్రీను, వంకాయలపాటి సత్తమయ్య, శివరాత్రి రామారావు, పంతంగి పార్వతి లు చిప్పలపల్లి శ్రీనివాసరావుపై గడ్డపార, కర్రలతో దాడిచేసి కాలు ఇరగ్గొట్టారన్నారు. శ్రీనివాసరావు భయంతో ఇతరుల సాయంలో స్థానిక కామేపల్లి పోలీస్ స్టేషన్లో మధ్యాహ్నం ఫిర్యాదుచేసిన పట్టించుకోలేదన్నారు. సాయంత్రం 6గంటల సమయంలో శ్రీనివాసరావు తమ్ముడు ఆటో డ్రైవర్ చిప్పలపల్లి ఆనందరావును కొట్టారు. మరలా ఫిర్యాదుచేసిన పోలీసులు పట్టించుకోలేదన్నారు. మరుసటి రోజు జూన్ 15న మా వాళ్ళను ఎందుకు కొట్టారని అడిగినందుకు రేణుక, లక్ష్మి, ఈశ్వరమ్మ లను కూడా విచక్షణారహితంగా కర్రలతో మూకుమ్మడిగా దాడిచేస్తూ నానాబూతులు తిట్టుకుంటూ కొట్టారని బాధితులు ఆవేధనను వ్యక్తంచేశారు. జిల్లా అధికారులు విచారణచేసి దాడిచేసి గాయపరిచిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఎస్సీ ఉపకులాల జేఏసి తెలంగాణ అధ్యక్షులు గవరవరపు డేవిడ్ రాజు, దండోరా జిల్లా అధ్యక్షులు దుప్పెల్లి శ్రీను, ఆర్పిఐ పార్టీ రాష్ట్ర నాయకులు నకిరికంటి సంజీవరావు, పరిశాల వెంకన్న, కొండ వెంకన్న, చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇటికల లత, బాధితులు పాల్గొన్నారు.

# మానసిక, శారీరక ఒత్తిళ్ల నుండి మానవాళికి రక్ష యోగ

**పరకాల, జూన్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలో గత పది సంవత్సరాల నుండి ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఉచితంగా ప్రతిరోజు యోగా శిక్షణ అందిస్తూ.. అందరూ ఆరోగ్యంగా ఉండాలనే.. తపన, లక్ష్యంతో యోగ వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలను చైతన్య పరచడం, అవగాహన కల్పించడం లాంటి సామాజిక సేవలు అందిస్తున్నానని పతాంజలి యోగా గురువు, భవాని కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు ఒక ప్రకటనలో అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని, ప్రజలకు యోగ దే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేడు మానవాళి ఉరుకుల పరుగుల జీవితం గడుపుతూ, మానసిక, శారీరక ఒత్తిళ్లకు లోనై అనేక రుగ్మతలకు గురవుతూ.., సంపాదించిన సంపాదన అంతా ఆస్పత్రులకు ఖర్చుపెట్టి, ఆర్థికంగా నష్టపోవడం చాలా బాధాకరమని, భారతదేశ జనాభా 140 కోట్లకు చేరుకొని దాదాపుగా 70 నుండి 80 కోట్ల మందికి రకరకాల జబ్బుతో ప్రతిదినం ఆస్పత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సనాతన ధర్మం నుండి మునులు, ఋషులు, పతాంజలి మహర్షి వంటి యోగా గురువులు యోగాను మానవాళికి అందించారని, అలాంటి యోగా ద్వారా 9 ఏళ్ల నుండి 90 ఏళ్ల వయసు వారు వరకు యోగాలో భాగమై ప్రాణాయామం, ఆసనాల వల్ల ఆరోగ్య వంతులుగా జీవించవచ్చు అని చెప్పారు. నేడు తాగే నీరు నుండి, తినే ఆహార వరకు కెమికల్ తో కూడిన ఆహారం సేవించడం వలన అనేక రుగ్మస్తులకు గురయ్యే అవకాశం ఉన్నందున, ప్రతిరోజు ఒక గంట సమయాన్ని యోగాకు వెచ్చించి, నిండు ఆరోగ్యంతో జీవించాలని ఆయన కోరారు.



# త్వరలో గండిగూడెం ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం

- ఐదు కోట్ల రూపాయలతో ఫంక్షన్ హాల్ నిర్మాణం
- రెండు కోట్ల రూపాయల సొంత నిధులు కేటాయింపు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని గండిగూడెంలో ఐదు కోట్ల రూపాయలతో నిర్మించిన ఫంక్షన్ హాల్ లో అతి త్వరలో ప్రారంభించినున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఫంక్షన్ హాల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫంక్షన్ హాల్ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. హాల్ నిర్మాణం కోసం రెండు కోట్ల రూపాయల సొంత నిధులు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ఆధునిక వసతులతో ప్రజలందరికీ ఉపయోగపడేలా దీనిని తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. సుల్తాన్పూర్, దాయర, వడకపల్లి, జానకంపేట, తదితర గ్రామాల ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వివాహాది శుభకార్యాలు నిర్వహించుకోవచ్చని తెలిపారు.



అనంతరం ఫంక్షన్ హాల్ సమీపంలో నిర్మిస్తున్న గ్రామ దేవతల ఆలయాలను పరిశీలించారు. త్వరలోనే విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అనంతరం సుల్తాన్పూర్ మల్లన్న గుడి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు రాజు, సత్యనారాయణ, భాస్కర్ గౌడ్, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఆరోపణలు చేయడం సరైంది కాదు

- పండ్లున్న చెట్టుకే రాళ్ల దెబ్బలు తగులుతాయి
- పనిచేసే వారిని విమర్శిస్తారు అది సహజం మానవ నైజం!

**హనుమకొండ, జూన్ 20(పిసిడబ్ల్యూ న్యూస్):** స్టే?ఘనపూర్ నియోజక వర్గానికి కడియం శ్రీహరి రూ. 800 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని, ఇది ఓర్వలేక ఆయన పైన ఇతర నియోజక వర్గాల నాయకులు ఆరోపణలు చేస్తు టార్గెట్ చేస్తూ.. నిరాధర ఆరోపణలు చేస్తున్నారని, ఎంత మాత్రం సరైంది కాదని, దీని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ.. ఏ పార్టీలో అయినా విమర్శలు ప్రతి విమర్శలు సహజం కానీ, దీనిని పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు ట్రోల్ చేయడం సమంజసం కాదన్నారు. మొన్నా కెసిఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత, కెసిఆర్ చుట్టూ దయ్యాలు అని మాట్లాడినప్పుడు ఎవరిని ఉద్దేశించి మాట్లాడారో పక్కన ఎవరు ఉంటారో బిఆర్ఎస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని, కడియం శ్రీహరి మీద వచ్చిన ఆరోపణలు కూడా అలాంటివే అని సద్దాం హుస్సేన్ అన్నారు. కడియం శ్రీహరిని స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలిచి మాట్లాడి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన విషయాన్ని గుర్తు చేశారు. వారిమీద నమ్మకంతో ఏఐసీసీ పెద్దలు వారి కూతురు కడియం కావ్యకి వరంగల్ ఎంపీ టికెట్ ఇచ్చారని, దాదాపు 2 లక్షల 50 వేల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ నాయకుల కృషితో విజయ దుందుభి మోగించారని తెలిపారు. దేవాదుల సృష్టికర్త అయిన కడియం శ్రీహరి నియోజక వర్గంలో ప్రతి రోజు అధికారులతో, నాయకులతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తున్నారని, నియోజక వర్గ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నారని సద్దాం హుస్సేన్ అన్నారు. మీ నియోజక వర్గానికి ఎన్ని నిధులు మంజూరు చేశారు నియోజక వర్గ అభివృద్ధి ఎంత వరకు జరిగింది అనే అంశాలపైన దృష్టి పెట్టాలి కానీ, వ్యక్తులను టార్గెట్ చేసి మాట్లాడడం మంచి పద్దతి కాదని సద్దాం హుస్సేన్ హితవు పలికారు. ఈ సమావేశంలో వేలేరు గ్రామ శాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి, పిన్నింటి తిరుపతి రెడ్డి, అక్కల శంకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, ఎన్ ఎస్ యుఐ మండల అధ్యక్షులు జెట్టి అరవింద్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, కూరపాటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.





## కామ్రేడ్ గాజర్ల రవికి నివాళులర్పించిన వర్ధన్నపేట ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ భాస్కర్

**హనుమకొండ, జూన్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల జరిగిన ఎన్కౌంటర్ లో టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన కామ్రేడ్ గాజర్ల రవి అలియాస్ గణేష్/ఉదయ్ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని, వర్ధన్నపేట నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ నందిపాక భాస్కర్ శుక్రవారం వెలిశాల గ్రామంలోని వారి నివాసానికి చేరుకొని గాజర్ల రవి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు గొర్రె మహేందర్, జిల్లా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన సీపీఐ నాయకులు



**హనుమకొండ, జూన్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సీపీఐ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని అర్హులైన సీపీఐ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి సీపీఐ నాయకులు ప్రతిపదించిన 75మందికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదంలో గాయపడ్డ అంకేశ్వరపు నాగేష్ను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



**హనుమకొండ, జూన్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధి లోని బట్టుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అంకేశ్వరపు నాగేష్ గురువారం బైక్ ప్రమాదానికి గురి కాగా.., ఈ విషయం తెలుసుకొని, శుక్రవారంవర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అతన్ని హనుమకొండ సుబేదారి లోని రోహిణి హాస్పిటల్ నందు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి హాస్పిటల్ డాక్టర్స్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పటాన్ చెరువు డివిజన్లో జాతీయ రహదారి అభివృద్ధి పనులు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్చెరు డివిజన్ పరిధిలోని 65వ జాతీయ రహదారి వెడల్పు పనులలో భాగంగా అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంబాలను తొలగించడం జరుగుతుంది. ఈ సందర్భంగా పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జాతీయ రహదారి DE రామకృష్ణ ,GHMC ఎలక్ట్రికల్ DE లక్ష్మీ ప్రియ , ప్రాజెక్టు మేనేజర్ వేణుతో ఈ రోజు సమావేశం నిర్వహించడం జరిగింది. జాతీయ రహదారి వెడల్పు పనులలో భాగంగా తొలగిస్తున్న పాత విద్యుత్ స్థంబాల స్థానంలో విద్యుత్ అంతరాయం లేకుండా నూతన విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారి DE రామకృష్ణ,GHMC ఎలక్ట్రికల్ DE లక్ష్మీ ప్రియ, ప్రాజెక్టు మేనేజర్ వేణు,GHMC అధికారులు తదితరులు పాల్గొన్నారు





## కామ్రేడ్ గాజర్ల రవికి నివాళు లర్పించిన 65వ డివిజన్ అధ్యక్షులు అయ్యాల రాంరెడ్డి

**హనుమకొండ, జూన్ 20, (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల జరిగిన ఎన్కౌంటర్ లో టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన కామ్రేడ్ గాజర్ల రవి అలియాస్ గణేష్/ఉదయ్ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని, వర్ధన్నపేట నియోజకవర్గ 65వ డివి జన్ అధ్యక్షులు అయ్యాల రాంరెడ్డి శుక్రవారం వెలిశాల గ్రామం లోని వారి నివాసానికి చేరుకొని గాజర్ల రవి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాంరెడ్డి వెంట డివిజన్ నాయ కులు, గ్రామ శాఖ కమిటీ నాయకులు, తదితరులు ఉన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల



**జగిత్యాల,జూన్ 20, (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతుభరోసా పథకం పెట్టుబడి సాయం నిధుల విడుదల శుక్రవారం కూడా కొనసాగి నట్లు జిల్లా వయసాయశాఖ అధికారి వి. భాస్కర్ తెలిపారు జిల్లాలోని మొత్తం 2,48,550 మంది రైతులు,4.18 లక్షల ఎకరాలకు చెంది ఎకరాకు రూ.6 వేల చొప్పున రూ.251.14 కోట్ల నిధులు రావలసి ఉందన్నారు.ఇప్పటి వరకు 2,10,145 మంది రైతులకు రూ.190.62 కోట్ల నిధులు వచ్చాయన్నారు. మిగిలినవారికి నిధుల విడుదల కొనసాగుతుందని వివరించారు

## దళిత జర్నలిస్టుల ఐక్య వేదిక జిల్లా కో కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన గండమాల రోషయ్య



**కురవి జూన్ 20(పి.సి.డబ్ల్యూ న్యూస్):** దళిత జర్నలిస్ట్ ల ఐక్య వేదిక జిల్లా కో కన్వీనర్ గా గండమాల రోషయ్య ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. శు క్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో జిల్లా ఆడక్ కమిటీని ఏకగ్రీవంగా అనుకున్నారు. ఈ ఎన్నికలో గండమాల రోషయ్యను జిల్లా కో కన్వీనర్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రోషయ్య మాట్లాడుతూ.., దళిత జర్నలిస్ట్ లు ఐక్యత కోసం కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం దళిత వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలన్నారు. జర్నలిస్ట్ ల పిల్లలకు ఉచిత విద్యానందించాలని కోరారు. ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమాలు దళిత జర్నలిస్ట్ లకు కేటాయించాలని కోరారు. కో కన్వీనర్ గా ఎన్నుకున్న పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులు నేటితో ముగింపు

### - సిరోల్ మండల తహసిల్దార్ పున్నం చందర్



**మహబూబాబాద్, జూన్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సీరోల్ మండలం లో భూభారతి చట్టం 2025 గ్రామ రెవెన్యూ సదస్సులు నేటితో ముగిశాయని సీరోల్ మండల తహాసిల్దార్ పున్నం చందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల రెండవ తేదీ నుండి 20వ తారీకు వరకు గ్రామ రెవిన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందని 6 రెవిన్యూ గ్రామాలు మరియు 19 గ్రామ పంచాయతీలలో సుమారు 2400 దరఖాస్తులు వచ్చాయని త్వరలోనే వాటిని పరిష్కరిస్తామనీ,ఎవరైనా దరఖాస్తు చేసుకొని ఎడల మండల రెవెన్యూ ఆఫీసులో తమ అభ్యంతరాలను స్వీకరిస్తామని ఆయన అన్నారు.గత 17 రోజులుగా రెవెన్యూ సదస్సులో పాల్గొన్న మండల రెవెన్యూ అధికారులను మరియు వివిధ గ్రామాల కార్యదర్శులను అభినందించారు

# గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి..

### ● మానకొటండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...





**మానకొండూర్,జూన్20(పీసీడబ్ల్యూ న్యూస్):**అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ద్వారా గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి పర్చేందుకు కృషి చేస్తున్నట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. శుక్రవారం మానకొండూర్ మండలంలోని ఊటూరు,రంగపేట, లక్ష్మిపూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో వివిధ శాఖల ద్వారా నిధులు మంజూరు చేయిస్తున్నట్టు చెప్పారు. చేపట్టిన పనుల్లో జాప్యం జరగకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైన ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేసి తీరుతామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకందారులకు ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి హామీలను ఇప్పటికే అమలు చేసిందని ఆయన గుర్తు చేశారు. ప్రజల నుంచి డిమాండ్ లేనప్పటికీ వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నదని ఆయన చెప్పారు. త్వరలో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతీ యువకులకు రుణాలు ఇప్పించే కార్యక్రమాన్ని చేపడుతుందని ఆయన వివరించారు. ఆ వెనువెంటనే కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ల మంజూరు ప్రక్రియను ప్రభుత్వం చేపట్టనున్నదని ఆయన చెప్పారు.

**పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే** మానకొండూర్ మండలం ఊటూరు గ్రామంలో జడ్పీ నిధులు రూ.25 లక్షలతో నిర్మించిన సైడ్ డ్రైన్ ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ప్రారంభించారు. అలాగే ఎన్ఆర్ఈజీఏ నిధులు రూ.75 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, ఎస్సీ కాలనీలో ఎస్డీఎఫ్ నిధులు రూ.8 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ప్రారంభిస్తారు. రంగపేట గ్రామంలో ఎన్ఆర్ఈజీఏ కింద 25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. లక్ష్మీపూర్ గ్రామంలో కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ఆయన ప్రారంభించారు. మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, పంచాయతీరాజ్ డీఈ రవిప్రసాద్, ఏఈ వెంకన్న, మానకొండూర్ మం డల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ ఆర్.తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,ద్యావ శ్రీనివాస్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, గోపు శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి, కోండ్ర సురేష్, కనకం అశోక్, బి.సునీల్, ఎడ్ల సతీష్, ఎం.నాగిరెడ్డి,చంద్రారెడ్డి,గొల్లెన కొమురయ్య, సాయిరి దేవయ్య, మల్లలికార్జున్, కనకం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఆపాలి

### ● సిపిఎం సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిపిఎం పటాన్చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శ్రామిక భవన్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా గజా ఇరాన్ దేశం పైన ఇజ్రాయిల్ దాడులు నిర్వహిస్తుందని అన్నారు. ప్రధానమైన నగరాలపై యుద్ధం చేస్తూ సామాన్య ప్రజానీకాన్ని ఇరాక్ దేశం పట్టణ పెట్టుకుంటుందని అన్నారు. ఇందులో దాదా పారు వందల మంది ప్రజానీకం చనిపోయారని గుర్తు చేశారు. ఇజ్రాయిల్ వైమానిక దళాలు దాదాపు 50 పైగా యుద్ధ విమానాలు ఇరాన్పై దాడి చేశారని అన్నారు. ఇరాన్ ఇరాక్ యుద్ధం విషయంలో అమెరికా జోకిమేంటని ప్రశ్నించారు. ఇరాన్ నేతలను హతమారుస్తామంటూ అమెరికా అధ్యక్షుని ప్రకటన చేయడం దురదృష్టకరమని అన్నారు. ఇరాన్ పై దాడులు చేసేందుకు ఇజ్రాయిల్ తో చేతులు కలుపుతున్నారని అన్నారు. గత నెల భారత్ పాకిస్తాన్ కు సంబంధించిన యుద్ధం విషయంలో అమెరికా అధ్యక్షుని ట్రంప్ యొక్క జోక్యంతో యుద్ధం మూసినట్లుగా ప్రకటన చేయడం దురదృష్టకరమని అన్నారు. ఒక దేశ వ్యవహారాలలో తలదూర్చడం అమెరికాకు సరైనటువంటి పద్ధతి కాదని అన్నారు. యుద్ధం వస్తే మన దేశానికి వినియోగించుకునే 80% ఆయిల్ నిక్షేపాల ధరలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఇరాన్, ఇరాక్ లో యుద్ధం ఆపాలని అన్నారు. శాంతి కావాలి .యుద్ధం వద్దు అని పిలుపునిచ్చారు. సిపిఎం ఏరియా కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరరావు, యాక రామచంద్రమూర్తి,సంతోష్,తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...





**హైదరాబాద్,జూన్20(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియామకమైన రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శుక్రవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు.శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తో సచివాలయంలో మంత్రి తుమ్మలను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా అభివృద్ధి, రాజకీయ పరిస్థితుల గురించి వారితో చర్చించారు.

## కేఎంసీలో మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్‌ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య







**హనుమకొండ, జూన్ 20, (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పాలనలో వరంగల్ వైద్య హబ్ గా రూపుదిద్దుకుంటోందని, అన్ని రకాల సేవలతో ప్రత్యేకంగా నిలుస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శు క్రవారం కాకతీయ మెడికల్ కళాశాలలో మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ ను స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.... వైద్య విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితమవకుండా.. పరిశోధనలపై దృష్టి సారించేందుకు ఈ యూనిట్ దోహదం చేస్తుందని తెలిపారు. యూనిట్ ద్వారా పరిశోధనలు చేపడితే వైద్యశాస్త్ర పురోగతి మరింత సుసాధ్యం అవుతుందని ఎంపీ అన్నారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులకు ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కేఎంసి ప్రిన్సిపల్ రామ్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ గాజర్ల రవికి నివాళులర్పించిన బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్



**హనుమకొండ, జూన్ 20, (పిసిడబ్ల్యూ న్యూస్):** శు క్రవారం ఉదయం టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ గణేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి జిల్లా మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటరులో మరణించారు. మృతదేహం శుక్రవారం ఉదయం స్వంత గ్రామం వేలిశాలకు రాగా విషయం తెలుసుకున్న బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ వేలిశాల గ్రామానికి వచ్చి పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అనంతరం మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ నేత గాజర్ల రవి ఏగణేష్ సోదరుడు అయినటువంటి మాజీ మావోయిస్టు నేత, ప్రస్తుత పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ ఏఐతు మరియు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని వారిని ఓదార్చారు. వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ వేంట బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీపతి గోపి, పెరుమాండ్ల అనిల్, శనిగరపు సుమన్, కొడారి అనిల్ తదితరులు ఉన్నారు.

# పటాన్చెరు రైతులకు రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలి

### ● మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

### ● ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు అండగా ఉంటాం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులు పటాన్చెరు నియోజకవర్గంలోని రైతులకు జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. తక్షణమే నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూడు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ప్రకటించిన నేపథ్యంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని 27,120 మంది రైతులకు నిధులు జమ కాలేదన్న విషయం తెలియడంతో గురువారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఫోన్ చేసి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు. రైతు భరోసా నిధులు జమ కాకపోవడంతో వ్యవసాయ పనులు ప్రారంభించడం కష్టతరంగా మారిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు ఉండగా.. కేవలం గుమ్మడిదల మండల రైతుల కు మాత్రమే నిధులు జమ అయ్యాయని తెలిపారు. మిగిలిన రామచంద్రపురం, అమీన్పూర్, పటాన్చె రు, జిన్నారం మండలాల పరిధిలోని 27,120 మంది రైతులు 43,302 ఎకరాల్లో వ్యవసాయం సాగు చేస్తున్నారని వీరందరికీ తొలి విడత రైతు భరోసా ద్వారా 12 కోట్ల 99 లక్షల రూపాయలు నిధులు విడుదల కావలసి ఉందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల అతి త్వరలో రైతులందరికీ రైతు భరోసా నిధులు అందజేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలి పారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందిం చే వరకు తాను అండగా ఉంటానని పటాన్చెరు రైతాంగానికి ఎమ్మెల్యే జిఎంఆర్ హామీ ఇచ్చారు.

## జ్యోతినగర్ శ్రీవెంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న బండి సంజయ్ దంపతులు...





**కరీంనగర్,జూన్20(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జ్యోతినగర్ లోని శ్రీమహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాల యంలో నిర్వహిస్తున్న స్వామివారి పంచమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శి ంచారు. సతీసమే తంగా స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొ న్నారు. స్వామివా రికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రో చ్చారణల మధ్య పూజారులు బండి సంజ య్ దంపతులకు ఆశీర్వచనం అందిం చారు. స్థానిక కార్పొరే టర్ బండి రమణా ఒడ్డితోపాటు పలువురు బీజేపీ నాయకులు ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు.

# నేడు పటాన్చెరులో ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో యోగా డే వేడుకలు

- మైత్రి మైదానంలో పూర్తయిన ఏర్పాట్లు
- 3000 వేల మంది హాజరవుతారని అంచనా
- ప్రతి ఒక్కరికి యోగ గొప్పతనం తెలియజేయడమే లక్ష్యంగా యోగా డే వేడుకలు
- భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపు: పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరికి యోగా ప్రాముఖ్యత తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో నేడు పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో యోగ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం మైత్రి మైదానంలో యోగా డే వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో విశ్వశాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ ఉద్దేశమని తెలిపారు. విశ్వవ్యాప్తంగా వివిధ దేశాల ప్రజలు యోగ విశిష్టతను తెలుసుకొని ప్రతిరోజు యోగ సాధన చేస్తున్నారని తెలిపారు. యోగ మార్గం ఆవిష్కృతమైన భారతదేశంలో ప్రజలందరూ యోగ సాధన చేసి పరిపూర్ణమైన ఆరోగ్యం పొందాలని కోరారు. యోగ వేడుకలకు వచ్చే ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మహర్షి పతాంజలి సంస్థ శిక్షకుల ఆధ్వర్యంలో యోగ విన్యాసాలు చేయడం జరుగుతుందని తెలిపారు. శనివారం ఉదయం ఏడు గంటల నుండి. తొమ్మిది గంటల వరకు యోగా వేడుకలు జరుగుతాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, అనధికారులు, ప్రజా ప్రతినిధులు, యువకులు, కార్మికులు మహిళలు, విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేయాలని కోరారు.

# లైఫ్‌లైన్ తులసి హాస్పిటల్‌లో ఇద్దరు సోదరీమణులకు బారియాట్రిక్

- వైద్య సేవలను అందించడంలో ఎంతో ప్రసిద్ధి చెందినది: తులసి హాస్పటల్




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జూన్ 20,(పిసిడబ్ల్యూ న్యూస్):** సమగ్ర వైద్య సేవలను అందించడంలో ప్రసిద్ధి చెందినది లైఫ్ లైన్ తులసి హాస్పటల్ ఒక సంచలనాత్మక విజయం సాధించారు.ఇద్దరు విదేశీ సోదరీమణులకు బేరియాట్రిక్ శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు.తద్వారా వారికి ఆరోగ్యం శక్తికి కొత్త మార్గాన్ని అందించింది.36,29, సంవత్సరాల గల ఈ సోదరిమణులు ఒకరు 106.6 కిలోలు మరొకరు 91.8 కిలోల బరువు కలిగి ఉన్నారు. అనారోగ్యకరమైన ఉపకాయం కారణంగా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను సవాళ్లను ఎదుర్కొంటున్నారు.హాస్పిటల్ చైర్మన్ , చీఫ్ సర్జన్ డాక్టర్ జెఎస్ రాజ్ కుమార్, బారియాటరిక్ సర్జన్ ,జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిరుద్ రాజ్ కుమార్ సారథ్యంలో ఈ శస్త్ర చికిత్స మంగళవారం ఎటువంటి సమస్యలు లేకుండా పూర్తి అయ్యాయి.ఈ మైలురాయి సాధించడం గురించి డాక్టర్ జె ఎస్.రాజ్ కుమార్ మాట్లాడుతూ ఉభకాయానికి ఆలస్యం చేయకుండా చికిత్స చేయాలని ఇది ఆకస్మిక గుండెపోటు అధిక రక్తపోటు మూత్రపిండాల వ్యాధులు ఇతర ప్రాణాంతక పరిస్థితులకు దారితీసి ఒక టైం బాంబ్ వంటిదని సాంప్రదాయ పద్ధతుల ద్వారా బరువు తగ్గడానికి కష్టపడుతున్న అధిక ఉబకాయం ఉన్న రోగులకు బేరియాట్రిక్ మోటోబాలిక్ శస్త్ర చికిత్స శాస్త్రీయంగా నిరూపితమైన పరిష్కారమని అన్నారు.శస్త్ర చికిత్స తర్వాత ఇద్దరు సోదరీమణులు వారి పరిస్థితుల్లో ఆశాజనకమైన మెరుగుదలను కనబరిచారు. అధిక రక్తపోటు స్లిప్ కొవ్వు కాలేయం,కీళ్లనొప్పులు తగ్గాయి అన్నారు.డాక్టర్ అనిరుద్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇది కేవలం శస్త్రసికిస విజయం మాత్రమే కాదు సోదరీమణులకు ఆరోగ్యకరమైన సంపూర్ణమైన జీవితానికి నాంది రాబోయే నెలల్లో వారు స్థిరంగా బరువు తగ్గడం మొత్తం ఆరోగ్యం శక్తి గణనీయంగా మెరుగుపడుతుందని ఆశించవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ డాక్టర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చెయ్యండి: పిడిఎస్‌యు

- పిడిఎస్‌యు కరపత్రాలు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించడం జరిగింది

**కరీంనగర్ జిల్లా,జూన్20(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ డివిజన్ కార్యదర్శి మామిడి అరవింద్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కేంద్రంలో జూలై 12,13 తేదీలల్లో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులకు రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థి నాయకత్వం హాజరవుతున్నది,బోధించడానికి ప్రొఫెసర్ లు,మేధావులు వస్తున్నారు కరీంనగర్ జిల్లా ప్రగతిశీల శక్తులు, ఉద్యమ సానుభూతి పరులు,శ్రేయోభిలాషులు విజయవంతంకై కృషి చెయ్యాలని కోరారు.ఈ క్లాసులల్లో ప్రధానంగా ప్రజల మధ్య ఏర్పడిన ఆర్థిక అసమానతలు,ఉచిత విద్య,వైద్యం పట్ల పాలకవర్గాల నిర్లక్ష్యం వంటి అంశాలను చర్చించి ఉద్యమాలకు సన్నద్ధం అవుతాం అని మాట్లాడారు.అలాగే రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించకుండా విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా మాటలకే పరిమితం అవుతున్నాడు,పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు,ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చెయ్యకుండా చేతులు ఎత్తేయడం దుర్మార్గమైనది ఈ విద్యాసంవత్సరంలో మొత్తం బకాయిలు విడుదల చెయ్యకపోతే విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు, చరణ్, వంశీ, రోహిత్, మాధవి, సంధ్య, సంజన, టీనా,తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ రవీందర్ రావు, డాక్టర్ భూంరెడ్డి కుటుంబాలను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్...

- ఆర్ఎస్ఎస్ ప్రముఖులు దక్షిణామూర్తిని పరామర్శించిన బండి సంజయ్
- బీజేపీ కార్యకర్తలకు పరామర్శ









**కరీంనగర్ జిల్లా,జూన్20(పీసీడబ్ల్యు న్యూస్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు బోయినపల్లి మండలం కోరెం గ్రామంలో పర్యటించారు. ప్రముఖ వైద్య నిపుణులు, ఎంతో మందికి వైద్య సేవలందించిన డాక్టర్ సీహెచ్. రవీందర్ రావు ఇటీవల మరణించిన నేపథ్యంలో కోరెం గ్రామంలోని రవీందర్ రావు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రవీందర్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు కరీంనగర్ లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన డాక్టర్ భూంరెడ్డి నివాసానికి వెళ్లారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. భూంరెడ్డి కుమారుడితోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. డాక్టర్ భూంరెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఎంతో మంది పేదలకు వైద్య సాయం అందించిన డాక్టర్ భూంరెడ్డి, డాక్టర్ రవీందర్ రావుల మరణం బాధాకరమని బండి సంజయ్ పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రముఖులు బూర్ల దక్షిణామూర్తి మాత్రుమూర్తి ఇటీవల మరణించిన నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా ఎలిగేడులోని వారి నివాసానికి వెళ్లారు. దక్షిణామూర్తిని పరామర్శించారు. అట్లాగే ఇటీవల మరణించిన కరీంనగర్ లోని గాయత్రినగర్ బీజేపీ బూత్ అధ్యక్షులు వెంకటరమణ కుటుంబాన్ని, ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడ్డ చర్లబూత్కూర్ బీజేపీ కార్యకర్త జడ కుమార్ లను సైతం కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శించారు.

# రాజీవ్ గృహ కల్పకు బస్సులను పెంచిన కుషాయి గూడా డిపో మేనేజర్ మహేష్ కుమార్

- అభినందనలు తెల్పిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఈగ శ్వేత
- సంతోషన్ని వ్యక్తం చేసిన ఉమ్మడి కాలనీ నాయకులు




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జూన్ 20,(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దమ్మాయి గూడా మున్సిపాలిటీలోని అహ్మద్ గుడ డబుల్ బెదురూమ్ - రాజీకే కాలనీలల్లో బస్సుల సంఖ్య పెంచాలని కుషాయిగూడ డిపో మేనేజర్.మహేష్ కుమార్ ను కలిసి విన్నవించగ వెంటనే స్పందించారు గతంలో 2 బస్సులు 20 ట్రిప్పులు తిరిగే వి కొత్త గా అహ్మద్ గుడ కాలనీ రావడం జనబా పెరగడం వలన ఆర్ టి సి కుషాయిగూడ డిపో నుంచి ఇప్పుడు 5 బస్సులు 45 ట్రిప్‌లు వచ్చే విధంగా ప్లాన్ చేసి షెడ్యూల్ ప్రకటించి ఇచ్చారు. ప్రయాణికులు కాలని వాసులు సమన్వయం తో రవాణా సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని మేనేజర్ మహేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో..అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్.ఈగ శ్వేత రాజీకే కాలనీ మరియు అహ్మద్ గుడ డబుల్ బెడ్ రూమ్.ఫేస్-1 అధ్యక్షులు.విజయ్ కుమార్, అహ్మద్ గుడ పేస్ -2 అధ్యక్షుడు .శ్రీహరిగౌడ్, కార్యదర్శి.షేక్. ఉపధ్యక్షులు.పరశురామ్.ట్రెజరర్. యాష్మినాసుల్తానా, సంతోష్. సురేష్.రమణ.మోహన్.నర్సింగ్ రావు, విష్ణు.కధీర్.సయ్యద్. కుమార్. తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. కాలనీ కీ బస్సులు సంఖ్య పెంచినందుకు .రెండు కమిటీ లు హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ఉద్యమకారులు రవి నాయక్ పుట్టినరోజు వేడుకలు..

**కురవి జూన్20(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ మలిదశ ఉద్యమకారులు గుగులోతు రవి నాయక్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక మిత్రులు,అభిమానుల ఆధ్వర్యంలో శుక్రవారం కొరవి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్లో ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.శాలువతో సన్మానించి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ మల్లి దశ ఉద్యమకారులు, కళాకారుడు పేర్ల గణేష్, అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత దైద భద్రయ్య,నేరడ మాజీ సర్పంచ్ గుండోజు శ్రీనివాస్,పోలేపాక మధు, సోషల్ మీడియా దడిగల రవి,టియుడబ్ల్యూజే (ఐజేయు) దాడుల నియంత్రణ కమిటీ జిల్లా కో- కన్వీనర్ బేతమల్ల సహదేవ్, దళిత జర్నలిస్ట్ ఐక్యవేదిక జిల్లా కో కన్వీనర్ గండమల్ల రోశయ్య,జర్నలిస్టులు పొన్నబోయిన వెంకన్న,సీరోలు జర్నలిస్ట్ ఎడ్ల నరేష్,పిడమర్తి ఉపేందర్,నేరడ మాజీ గ్రామ సర్పంచ్ గుండోజ్ శ్రీనివాస్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అజ్మీర కోటేష్,టీ. వీరన్న,బోడ వెంకన్న, సుభద్ర,శ్రీరామ్,చింటూ,నరేష్,నిమ్మ శెట్టి మహేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# ఎంపీ కావ్యను కలిసిన సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్

**హనుమకొండ జూన్20(పీసీడబ్ల్యు న్యూస్):**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ మర్యాదపూర్వకంగా కలసి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ సేవాదళ్ ను విస్తృతపరచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలో తీసుకెళ్లాలని బొచ్చు చందర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్నాల గోనాద్, హనుమకొండ నియోజవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, పరకాల ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ సేవాదళ్ ఇన్స్పెక్టర్ పి యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిష్టయ్య, కొక్కిరాల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# సకాల వర్షాల కోసం పెద్ద పాపయ్యపల్లిలో కప్పతల్లి పూజ

- రైతుల ప్రత్యేక ప్రార్థనలు



**హుజురాబాద్,జూన్20(పీసీడబ్ల్యు న్యూస్):**హుజురాబాద్ మండలంలోని పెద్ద పాపయ్యపల్లి గ్రామంలో వర్షాలు కురవాలని కోరుతూ గ్రామస్తులు, రైతులు, మహిళలు సంప్రదాయబద్ధంగా కప్పతల్లి పూజ నిర్వహించారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా, సకాలంలో వర్షాలు కురిసి పంటలకు మేలు జరగాలని ఆకాంక్షిస్తూ ఈ పూజను చేపట్టారు.గ్రామస్తులు కప్పలను అందంగా అలంకరించి, వాటిని గ్రామంలో ఊరేగించారు. భక్తి పాటలు పాడుతూ, వర్షాలు బాగా కురవాలని కోరుకుంటూ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. వర్షాలు కురిసి పంటలు బాగా పండి, అన్నదాతలు ఆనందంగా ఉండాలని ప్రజలు ఆకాంక్షించారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ, కప్పతల్లి పూజ తమ గ్రామంలో పూర్వకాలం నుండి వస్తున్న సంప్రదాయమని తెలిపారు. వర్షాలు కురిసే వరకు ఈ పూజలు కొనసాగుతాయని పేర్కొన్నారు. రావుల వేణుగోపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, భరత్ రెడ్డితో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట, స్వర్ణగిరి, భద్రకాళి ఆలయ యాత్రకు ప్రత్యేక బస్సు సౌకర్యం

- జూన్ 27న హుజురాబాద్ డిపో నుండి ప్రారంభం

**హుజురాబాద్,జూన్20(పీసీడబ్ల్యు న్యూస్):** హుజురాబాద్ ఆర్టీసీ డిపో ప్రయాణికుల కోసం శుభవార్త తెలిపింది. ఈ నెల 27వ తేదీన యాదగిరిగుట్ట, స్వర్ణగిరి, మరియు భద్రకాళి ఆలయాలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. ఈ యాత్ర హుజురాబాద్ డిపో నుండి ఉదయం 4:00 గంటలకు ప్రారంభమై, అదే రోజు సాయంత్రం 5:00 గంటలకు హుజురాబాద్‌కు తిరిగి చేరుకుంటుంది.ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రవీంద్రనాథ్ కోరారు. ఈ ప్రత్యేక బస్సులో పెద్దలకు ఛార్జీ రూ. 1000/-, కాగా, పిల్లలకు లిరూ. 600/-లిగా నిర్ణయించబడింది. యాత్ర లో నీరు, అల్పాహారం సౌకర్యం కూడా కల్పించబడు తుంది. ముందస్తు బుకింగ్ కోసం ప్రయాణికులు ఈ క్రింది ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు: 9959225924, 9704833 971, 9247159535, 9441404841.ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం కూడా అందుబాటులో ఉందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.



## నషా ముక్త్ భారత్ వారోత్సవాలను
# పకడ్బందీగా నిర్వహించాలి

● జూన్ 20 నుంచి జూన్ 26 వరకు నషా ముక్త్ భారత్ వారోత్సవాలు

● నషా ముక్త్ భారత్ వారోత్సవాలపై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి, జూన్-20 (పిసిడబ్ల్యూ న్యూస్)** : పెద్దపల్లి జిల్లాలో నషా ముక్త్ భారత్ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష నషా ముక్త్ భారత్ వారోత్సవాల పై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జూన్ 20 నుంచి జూన్ 26 వరకు నషా ముక్త్ భారత్ వారోత్సవాల క్యాంపెయిన్ మన జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని, మాదక ద్రవ్యాల వాడటం వల్ల కలిగే నష్టాలను, మాదక ద్రవ్యాల నుంచి కోలుకునే మార్గాలను ఈ క్యాంపెయిన్ లో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించుకుని డ్రగ్ ఫ్రీ స్పోర్ట్స్ పోటీలు/ యోగ సెషన్స్ నిర్వహించాలని, జూన్ 22న మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పాఠశాలలు కళాశాలలు, హై రిస్క్ జోన్, కార్యాలయాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జూన్ 23న హిల్ యూర్ మైండ్ %ఉ% ప్లాంట్ ఏ ట్రీ - సే నో టూ డ్రగ్స్ కాన్సెప్ట్ తో మొక్కలు నాటాలని, జూన్ 24న సామాజిక మాధ్యమాల ద్వారా, లోకల్ కేబుల్ ఛానల్ ద్వారా డ్రగ్స్ వాడకం వ్యతిరేకంగా ప్రచారం చేయాలని అన్నారు. జూన్ 25న డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోస్టర్ తయారీ పోటీలు నిర్వహించాలని, పాఠశాలలు, కళాశాలలో మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించేలా స్లోగన్ రైటింగ్ కాంపిటీషన్ చేపట్టాలని అన్నారు. జూన్ 26న చివరి రోజు డ్రగ్ %ఉ% అక్రమ మానవ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం నిర్వహించాలని, విద్యార్థులు యువతతో ర్యాలీలు చేపట్టాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో డి.సి.పి. కరుణాకర్, జిల్లా సంక్షేమ అధికారి పి వేణు గోపాల రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

● మంథని మండలంలోని పలు గ్రామాలలో

ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మంథని, జూన్-20 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాఠశాలలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం మంథని మండలంలోని పలు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మంథని లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బాలికలు, జే.బి.ఎస్ (జూనియర్ బాయ్స్ స్కూల్)లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలకు కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి బోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలకు వచ్చే పిల్లలందరికీ పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని అన్నారు. పిల్లల హాజరు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు. మంథనిలో ఉన్న బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జే.బి.ఎస్ (జూనియర్ బాయ్స్ స్కూల్) లో కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్, టాయిలెట్స్ వంటి పనులు నెలన్నర రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏఈ పీఆర్ అనుదీప్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ గాజర్ల రవికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ

**టేకుమట్ల, జూన్ 20, (పీసీడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో బుధవారం జరిగిన ఎన్కౌంటర్ లో మృతి చెందిన మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యులు, నార్త్ తెలంగాణ డివిజన్ కమిటీ మరియు స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి కీ,,శే,,గాజర్ల రవి అలియాస్ (గణేశ్, ఉదయ్) స్వగ్రామమైన భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో గాజర్ల రవి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి అంతిమయాత్ర లో పాల్గొన్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ, జి డబ్ల్యూ ఎం సి కార్పొరేటర్ సోదా కిరణ్, బిసింధర్, పరకాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఏకు రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు మునిగంటి విష్ణువర్ధన్, బొచ్చు జెమిని తదితరులు పాల్గొన్నారు.

# జులై 9 సమ్మెను జయప్రదం చేయండి: సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



**హసన్‌పర్తి : జూన్ 20(పిసిడబ్ల్యు న్యూస్):** జులై 9 న దేశ వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం హసన్ పర్తి లోని శుభమస్తు గార్డెన్స్ లో బొంకూరి నాగరాజు అధ్యక్షతన మున్సిపల్ కార్మికుల మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రాగుల రమేష్ మాట్లాడుతూ 2019లో కరోనా కాలంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో నాలుగు లేబర్ కోడ్లు తీసుకు వచ్చిందని తెలిపారు. దీనిలో భాగంగా ఫ్యాక్టరీస్, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టాలు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనూ 8 గంటల పని స్థానంలో 10 గంటల పని దినంగా మార్పు చేసిందని తెలిపారు. రక్షణ సౌకర్యాలు కల్పించకుండా మహిళలతో రాత్రి షిఫ్టులలో పని చేయించు కునేందుకు యాజ మాన్యానికి స్వేచ్ఛ ఇస్తూ, శ్రామిక మహిళల హక్కులను కాలరాస్తూ చట్టంలో సవరణలు తెచ్చిందని ఆయన పేర్కొన్నారు. లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, అన్ని ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపి వేయాలని, మున్సిపల్, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, సమగ్ర శిక్ష, నేషనల్ హెల్త్ మిషన్, 108, 104, ఆరోగ్యమిత్ర తదితర చిరుద్యోగులు, కార్మికులకు కనీస వేతనాలు, పెన్షన్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, రక్షణ సౌకర్యాలు, నిబంధనలు అమలు చేయకుండా రాత్రిపూట మహిళలు పని చేయాలనే ఉత్తర్వులు ఉప సంహరించుకోవాలని డిమాండు చేసింది. రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధర కల్పించాలని, డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని, కౌలు రైతులకు అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయడంతో పాటు నూతన కౌలుచట్టం చేయాలని కోరింది. ఉపాధి హామీ రోజు వేతనం రూ.600 చెల్లించాలని, పట్టణ ప్రాంతాల్లోనూ పథకం అమలు చేయాలని, కనీస పెన్షన్ రూ.9 వేలు చెల్లించడంతో పాటు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని రమేష్ కోరారు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు బరుపట్ల మహేష్, పుల్ల అశోక్ మాట్లాడుతూవిద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు బిగించరాదని, భవన నిర్మాణం, ట్రాన్స్‌పోర్ట్, హమాలీ కార్మికులతో సహా అసంఘటిత రంగ కార్మికులందరికీ సాంఘిక భద్రత కల్పించాలని. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయడంతోపాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు మినిమం టైమ్‌స్కేల్ అమలుకు రమేష్ డిమాండు చేశారు. వీటిపై జూలై 9న రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు గ్రామీణ ప్రాంతంలో ఆందోళనలకు పిలుపునిచ్చాయని, ఈ నేపథ్యంలో సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. సిఐటియు హసన్ పర్తి మండల నాయకులు సందేల బిక్షపతి, సంఘాల రాజు, సంఘాల సందీప్, మహిళా నాయకులు దేవమ్మ, సునీత, రజిత, మమత పాల్గొన్నారు.

# నేడు గిరిజన భవనంలో దశాబ్ది అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

## - ప్రజలందరూ పాల్గొని విజయ వంతం చేయాలి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

**ములుగు జిల్లా, జూన్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా కేంద్రంలో నేడు గిరిజన భవనంలో దశాబ్ది అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలకు ప్రజలందరూ పాల్గొని విజయ వంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మరియు ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా కేంద్రంలో జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఉదయం ఏడు గంటలకు జరగనున్నాయి అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకలు గిరిజన భవనం ములుగులో జరుగుచున్నాయి ఈ యొక్క అంతర్జాతీయ యోగా దినోత్సవం లో అధికారులు ప్రజలు మరియు మీడియా ప్రతినిధులు భాగస్వాములు కావాలని ప్రతిరోజు యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు సామూహికంగా యోగ ప్రాణాయామ మరియు మెడిటేషన్ కార్యక్రమాలు జరుగుతాయి ఈ కార్యక్రమం ఆర్గనైజర్లు జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ (ఆయుష్) డాక్టర్ ఎన్ లీ చంద్ర జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ సంధ్య యోగ ఇన్స్ట్రక్టర్స్ శివకృష్ణ హరిత మానస తదితరులు పాల్గొననున్నారు



# రైతు భరోసా... సంతోషంతో రైతులు



**కరీంనగర్, జూన్ 20(పిసిడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లాలోని మొత్తం 210904 రైతులకు గాను తెలంగాణ ప్రభుత్వం ఎకరానికి 6000 రూపాయల చొప్పున 2119069841 రూపాయలు రైతు భరోసా పథకం క్రింద ఈ వానాకాలం పంట అవసరాల నిమిత్తం కేటాయించారు. ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి 16తేది సాయంత్రం 6 గంటలకు 2 ఎకరాల లోపు గల లబ్ధిదారుల ఖాతాలలో నిధులను విడుదల చేశారు. ప్రతి రోజు కూడా లబ్ధిదారుల ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతుంది. వివరాలు జూన్ 16 తేది న 124727 లబ్ధిదారులకు 657992748 రూపాయలు, 17 తేది న 27307 లబ్ధిదారులకు 402518477 రూపాయలు 19 తేది న 15995 మంది రైతులకు 329115728 రూపాయలు, 20 తేది న 9955 రైతులకు 263948444 మొత్తం నేటి వరకు 168029 మందికి 263948444 రూపాయలు జిల్లా లోని రైతుల ఖాతా లోనికి జమ చేశారు. రైతులు ఈ డబ్బులను విత్తనాలు, ఎరువులు ఇతర సాగు ఖర్చులకు వ్యవసాయానికి వాడుకోగలరని కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి పేర్కొన్నారు.

# ఈ రోడ్డు మారమ్మత్తులు చేసేదేప్పుడు..?

● రైతుల పంట చేనులకు వెళ్లాలంటే నా నా కష్టాలు

● యూరియా బత్తాలు తీసుకెళ్ళేటప్పుడు ప్రమాదాలు

● రైతులు వారి ఆవేదన పీసీడబ్ల్యూ రిపోర్టర్ కు తెలియజేసారూ



**ఖానాపూరం జూన్ 20, (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలంలోని అశోక్ నగర్ శివారు సైనిక పాఠశాల ప్రక్కన నుండి జంగాలపల్లి వెళ్లే రోడ్డు మార్గం కంకర పోసి అలాగే వదిలేసారు. అటువైపు వెళ్లే రైతుల పంట చేనులకు యూరియా బత్తాలు బైకుల మీద తీసుకెళ్లాలంటే కింద పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రోడ్డు కాంట్రాక్టర్ పట్టించు కోవడం లేదని ఆ చుట్టూ ప్రక్కన ఉన్న తాండల రైతులు, అశోక్ నగర్ గ్రామ రైతులు వారి బాధలను తెలియజేశారు. ఆ ఆ కాంట్రాక్టర్ వెంటనే ఆ రోడ్డు మరమ్మత్తులు చేపిచ్చి రైతులను ప్రమాదాల నుండి తప్పియాలని కోరారు. లేనియెడల సంబ ంధించిన అధికారులు పట్టించుకోని మాకు ఈ రోడ్డు మారమ్మత్తులు చేయగలరని కోరారు. సంబ ందించిన రోడ్డు రవాణా శాఖ అధికారులు పట్టించుకోని ఆ డాక్టర్ పై చర్య తీసుకోవాలని కోరారు.

# ఆయిల్ ఫామ్ సాగు, ఉద్యాన పంటలపై అవగాహన సదస్సు

**ములుగు జిల్లా, జూన్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండలంలోని రాంనగర్ లో ఆయిల్ ఫామ్ సాగు ప్రాముఖ్యత గురించి జిల్లా ఉద్యాన అధికారి శ్రీ దండు సంజీవరావు మాట్లాడుతూ భారతదేశంలో వంటనూనెల ఉత్పత్తి 16.69 మిలియన్ మెట్రిక్ టన్నుల కాగా 33.20 మిలియన్ మెట్రిక్ టన్నుల వినియోగం జరుగుతున్నది సంవత్సరానికి భారతదేశంలో పామ్ ఆయిల్ 259 లక్షల టన్నులు వినియోగానికి అవసరం కాగా 100 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతుంది కావున 67% పామాయిల్ ఇతర దేశంలో నుండి దిగుమతి సుంకం చెల్లించి తీసుకుంటున్నాము మనదేశంలో 13.24 లక్షల ఎకరాల్లో సాగు ఉండగా ఇంకా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు కావాలని వంటనూనెల దిగుమతి భారాన్ని తగ్గించడానికి భారత్ ఆయిల్ ఫామ్ మిషన్ పథకాన్ని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తుంది జె శ్రీకాంత్ ఉద్యాన అధికారి ములుగు డివిజన్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ మొక్కలపై 90% రాయితీ అనగా ఎకరానికి రూ.11600 మరియు 4 సంవత్సరాల వరకు అంతర పంటలు యాజమాన్యం కోసం రూ.16800 డ్రిప్ పరికరాల కోసం రూ. 22518 మొత్తంగా రూ.50918 రాయితీ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా అందిస్తుంది ఆయిల్ ఫామ్ పంట కాకుండా సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి పథకంలో మామిడి జామ నిమ్మ, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్ మల్చింగ్ పథకాలు అమల్లో ఉండగా మైక్రో ఇరిగేషన్ పథకంలో డ్రిప్ స్ప్రింక్లర్ కూడా రైతులకు అందించడం జరుగుతుంది ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా సౌర విద్యుత్తు మోటార్లు డ్రిప్ తో పాటు ఆయిల్ ఫామ్ మొక్కలు 100% రాయితీపై పట్టా కలిగిన పోడు భూములను కలిగిన గిరిజన రైతులకు ఐటిడిఏ ఏటూరునాగారం ద్వారా మంజూరు కావడం జరుగుతుంది. కావున ఆసక్తిగల రైతులు దరఖాస్తులను సమీప పెసా కోఆర్డినేటర్స్ మండలంలోని ఆయిల్ ఫామ్ ప్రతినిధి లేదా సమీప ఉద్యాన అధికారులు సంప్రదించాలి ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీకాంత్ కే ఎన్ బయో సైన్స్ మండల ప్రతినిధి సురేష్ నవీన్ నాయక్ రైతులు సోనియా నాయక్ భూక్య మోహన్ సీతారాం సమ్మయ్య సారక్క రజిత శారద తదితరులు పాల్గొన్నారు



# క్రీడా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర క్రీడ సంస్థ చైర్మన్...

- ప్రభుత్వ క్రీడా పాఠశాలలో ఆరోగ్యం, భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది.
- క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముందుకు రావాలనుకునే ప్రవాస భారతీయులు, వ్యాపారులకు ప్రభుత్వం పక్షాన పూర్తి సహకారం.
- క్రీడా పాఠశాల ఏర్పాటు కోసం స్వచ్ఛందంగా భూమిని కేటాయిస్తే వారు కోరుకున్న పేరు మీద క్రీడా మైదానం ఏర్పాటు చేస్తాం.
- క్రీడాకారులు, విద్యార్థులకు అందించే భోజనం విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు.
- తెలంగాణ రాష్ట్ర క్రీడ సాధికారిక సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి.







**కరీంనగర్,జూన్20(పీసీడబ్ల్యూ న్యూస్):** నేడు కరీంనగర్ జిల్లా పర్యటనలలో భాగంగా మానేరు తీరంలో గల క్రీడా పాఠశాలను తెలంగాణ రాష్ట్ర క్రీడా సాధికారిక సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి సుధా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.పాఠశాలలోని క్రీడామైదానంతో పాటు స్విమ్మింగ్ పూల్ విద్యార్థుల వసతి గదులను, వంటగదిని క్షుణ్ణంగా పరిశీలించిన శివసేన రెడ్డి అక్కడ పరిశుభ్రత నాణ్యత లోపించడం పట్ల సంబంధిత కాంట్రాక్టర్ తో నేరుగా టెలిఫోన్లో మాట్లాడి తీవ్రంగా హెచ్చరించడం జరిగింది. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయాలని విద్యార్థులకు ఆరోగ్యకర జీవితం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కాస్మెటిక్ మెస్ చార్జీలను పెంచడం జరిగిందని పేర్కొన్నారు.అనంతరం మీడియాను ఉద్దేశించి శివసేనారెడ్డి మాట్లాడుతూ మానేరు తీరంలోని స్పోర్ట్స్ స్కూల్ అభివృద్ధి కోసం ఇటీవల జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 20 లక్షల రూపాయలు మంజూరు చేయగా ఆ నిధులతో విద్యార్థులకు సౌకర్యవంతమైన పడకలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా క్రీడా అధికారి తమకు తెలియజేసినారని, క్రీడా పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కోసం తన శాఖ ద్వారా మరో 20 లక్షలు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పొన్నం ప్రభాకర్ తమతో స్వయంగా తెలిపినారని అందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే జిల్లా క్రీడా పాఠశాలలో మౌలిక వసతుల కోసం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి 10 లక్షల రూపాయలు సుడా నిధులు వెచ్చించడం జరిగిందని, ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ గారు క్రీడా పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు ఈ విషయంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఉండడం వల్ల క్రీడా పాఠశాల అభివృద్ధి జరుగుతుందని వారి చొరవతో ఇటీవలే స్విమ్మింగ్ పూల్ ఆధునికరించడం జరిగిందని తెలిపినారు.క్రీడా పాఠశాల మరియు క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం ప్రైవేట్ సంస్థలు, ప్రవాస భారతీయులు, వ్యాపారులు ముందుకు రావాలని క్రీడాకారులకు ప్రోత్సాహకాలు, స్పోర్ట్స్ కిట్స్ అందజేయడం కోసమైనా అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఎవరైనా క్రీడా స్ఫూర్తి ఉన్నటువంటి ధనవంతులు, విద్యావంతులు క్రీడా మైదానాల ఏర్పాటు కోసం స్వచ్ఛందంగా మూడు ఎకరాల వరకు భూమి ఇవ్వగలిగితే వారు కోరుకున్న వారి పేరు మీద చిరస్థాయిగా క్రీడా మైదానం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారిని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ పక్షాన స్వాగతిస్తున్నామని, కేవలం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మాత్రమే ఈ నిర్ణయం తీసుకుంటున్నామని అన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో చర్చించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో రెండు ఎకరాల స్థలంలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్లకు ఆదేశించేందుకు చర్యలు తీసుకుంటామని గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పాఠశాలల బోర్డులపై క్రీడామైదానాల బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 150 నుండి 1080 గ్రామాలలో 300, 400 గజాల స్థలంలో కూడా క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తున్నట్లుగా గుర్తించినామని, వీటన్నిటిపై సమీక్షలు నిర్వహించి కనీసం రెండు ఎకరాల వరకు క్రీడా మైదానాన్ని విస్తరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు.క్రీడాకారుల వసతి గృహాలలో వారికి శిక్షణ ఇచ్చే వారితోపాటు సంబంధిత ధ్రువీకరించబడిన సిబ్బంది మాత్రమే ఉండాలని ప్రైవేటు వ్యక్తులు ఎవరైనా ఉంటున్నట్లు మా దృష్టికి వస్తే వెంటనే జిల్లా క్రీడా అధికారి నుండి మొదలు ఎవరిని వదిలిపెట్టమని అందరిపై చర్యలు తీసుకుంటానని క్రీడాకారుల భద్రత ఆరోగ్యమే మా ప్రభుత్వానికి ప్రధాన అంశమని తేల్చి చెప్పినారు.శివసేన రెడ్డి గారితో పాటు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి మరియు పలువురు క్రీడాకారులు శిక్షకులు ఉన్నారు.

# సబ్బని వెంకట్ పుట్టినరోజు ప్రత్యేక ఇంటర్వ్యూ

**- నిరాడంబర వేడుకలు, ప్రజా సమస్యలపై స్పందన**



**హుజురాబాద్,జూన్20(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో సుపరిచితులైన నాయకుడు, సామాజిక సేవకుడు సబ్బని వెంకట్ నేడు తమ పుట్టినరోజును నిరాడంబరంగా జరుపుకుంటున్నారు. గత 2-3 సంవత్సరాలుగా ఆయన అనుచరులు జూన్ 21న రక్తదాన, వైద్య శిబిరాలతో పాటు హోర్డింగులు, వాల్ పోస్టర్లతో నియోజకవర్గాన్ని నింపేసేవారు. అయితే ఈ సంవత్సరం ఎటువంటి కార్యక్రమాలను నిర్వహించకుండా ఉండటంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో సబ్బని వెంకట్‌తో ప్రత్యేక ఇంటర్వ్యూ నిర్వహించి, ఈ నిరాడంబరతకు కారణంతో పాటు నియోజకవర్గ సమస్యలపై ఆయన అభిప్రాయాలను తెలుసుకున్నాం.

**1. ఈసారి మీ పుట్టినరోజున ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకపోవడానికి కారణం ఏమిటి?**

గత సంవత్సరం కూడా నా పుట్టినరోజున ఎలాంటి కార్యక్రమాలు చేయకూడదనే నిర్ణయించుకున్నాను. వందల యూనిట్ల రక్తాన్ని సేకరించి రెడ్ క్రాస్‌కు ఇవ్వడం ద్వారా, అది వారి నిబంధనల ప్రకారం పంపిణీ చేయబడుతుంది. కానీ ప్రతిరోజు ఎక్కడో ఒకచోట అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి ఎలాంటి శ్రమ లేకుండా రక్తం అందిస్తే బాగుంటుంది అనే ఆలోచనతో వాట్సాప్ ద్వారా ఒక బృందాన్ని ఏర్పాటు చేసి సేవలందిస్తున్నాం. నా నిర్ణయం మేరకు, నా తమ్ముళ్లు, అనుచరులు ఈసారి ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించడం లేదు. నేను, నా బృందం పుల్వామా ఉగ్రవాద దాడికి నిరసనగా హుజురాబాద్ నియోజకవర్గంలోని బాధితుల కుటుంబాలకు మద్దతుగా కొవ్వొత్తుల ప్రదర్శన చేయాలనుకున్నాం, కానీ ఉద్యోగరీత్యా నేను అందుబాటులో లేను. ఒక నాయకుడిగా జవాబుదారీతనంతో దాడికి నిరసనగా, బాధ్యతగా హోర్డింగ్‌లు, ఇతర ఆడంబరాలకు తావివ్వద్దని నేనే నా అనుచరులకు చెప్పాను.

**2. అగ్నిప్రమాద సంఘటన సహాయం తర్వాత, క్రీడల నిర్వహణ, ఇతర సేవా కార్యక్రమాల ద్వారా రాజకీయ రంగప్రవేశం చేసి పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నికల్లో పోటీ చేస్తారని అందరూ భావించారు. పోటీ చేయకపోవడానికి కారణం?**

అది అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదం. బాధితులకు అండగా ఉండాలని నిర్ణయించుకుని తోటి మనిషిగా స్పందించాను. సహాయం చేస్తానని మాట ఇచ్చాను. ఇచ్చిన మాట ప్రకారం చెప్పిన సమయానికి వచ్చి సహాయం చేశాను. క్రీడల నిర్వాహకులు నా నుంచి సహాయం ఆశించారు, నేను సహాయం చేశాను. దానితో వారు గౌరవంగా నాకు అతిథి హోదా ఇచ్చారు. ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడి వారికి కష్టం, అవసరం వస్తే తోడుగా నిలబడ్డాను. రాజకీయ రంగప్రవేశానికి నేను చేసే సేవ కార్యక్రమాలకు సంబంధం లేదు. పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నికల్లో నేను పోటీ చేయాలని అనుకోలేదు. పట్టభద్రుల శాసనమండలి సభ్యత్వం అనేది 40 నియోజకవర్గాల నిరుద్యోగుల సమస్యలు, ఉపాధి అవకాశాలపై, ప్రభుత్వంతో సమన్వయంతో కూడుకున్న అతిపెద్ద బాధ్యత. అవకాశం వచ్చినా కూడా, నా దృష్టి అంతా హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి మీద ఉంది కాబట్టి తప్పుకోవాల్సి వచ్చింది.

**3. నియోజకవర్గ శాసనసభ్యుడు కాకుండా మీరు వైద్య సహాయం అభ్యర్థించిన వారికి సహాయ పత్రాలు (ఎల్ ఓ సి) ఇస్తున్నారు. అనధికార శాసనసభ్యుడు అవుదామని అనుకుంటున్నారా?**

సహాయం కోరేవారు, పరిచయం ఉన్నవారి ద్వారా నన్ను చేరుకున్నప్పుడు వారి అత్యవసర పరిస్థితి దృష్ట్యా సహాయం చేస్తున్నాను. వేరే వారి స్థానం భర్తీ చేయాలని కాదు. సహాయ పత్రాలు ఇచ్చినంత మాత్రాన శాసనసభలో అడుగు పెట్టలేను కదా! నాయకుడు అనేవాడు నమ్మి ఓటు వేసిన ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల మీద దృష్టి పెడితే వారి మీదనే ప్రజలు విశ్వాసం చూపుతారు. మా లాంటి వారి దగ్గరికి రారు.

**4. ప్రజా సమస్యల మీద మాట్లాడే వెంకట్ హుజురాబాద్‌లో పెట్టబోయే డంపింగ్ యార్డు మీద ఎందుకు మాట్లాడట్లేదు?**

ప్రభుత్వం ప్రజాభిష్టం మేరకు నడుచుకుంటామని అధికారంలోకి వచ్చింది. ఇక్కడ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సింది ఎవరు? అధికార పార్టీ నాయకులు, ఇప్పుడున్న శాసనసభ్యులు. వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తేనే కదా సమస్య పరిష్కారం అవుతుంది. డంపింగ్ యార్డు స్థాపన నిర్ణయం జరిగిపోయింది. వేరే నియోజకవర్గంలో పెట్టవలసినది, అక్కడ నాయకుల ప్రోద్బలంతో ఇక్కడికి వచ్చింది. కారణం అక్కడ బలమైన రాజకీయ నాయకత్వం ఉంది. ఇక్కడ లేదు! శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి ఈ సమస్య మీద అఖిలపక్షం ఏర్పాటు చేస్తే నేను తప్పకుండా పాల్గొంటాను. లేదా నిరాహార దీక్ష ఉద్యమం చేద్దాం అంటే నేను తప్పకుండా నా మద్దతు తెలుపుతాను. నాతో పాటు కొన్ని వందల మందినితీసుకునివస్తాను.తనతోపాటునేనుశిబిరంలో కూర్చుంటాను.

**5. జమ్మికుంట కేంద్రంగా ఏప్రిల్ నెలలో నిర్వహించాల్సిన ఉద్యోగ మేళాను, నిర్వహించకపోవడానికి కారణం?**

ఏప్రిల్ నెలలో శాసనమండలి సభ్యుల ఎన్నికల నియమావళి సందర్భంగా నిర్వహించలేకపోయాం. జూన్ నెలలో నిర్వహిద్దామని ప్రణాళికలు రూపొందించుకున్నాం. కానీ ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం బట్టి పరిశ్రమలో నెలకొన్న స్తబ్దత కారణంగా మేము ముందు అనుకున్న ఉపాధి అవకాశాలు గణనీయంగా తగ్గాయి, మరియు కొన్ని కంపెనీలు వారి ఆదాయం తగ్గడం, వ్యాపారం లేకపోవడం వలన వివిధ కంపెనీలలో కూడా సాంకేతిక ఉద్యోగాలు అందుబాటులో లేవు. అందుచేత కొంత ఆలస్యం అవుతుంది. కానీ ఇచ్చిన మాట ప్రకారం తప్పకుండా త్వరలోనే నిర్వహిస్తాం.

**6. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ ప్రభావం ఉంటుందని ప్రధాన పార్టీలు, అభ్యర్థులు ఆలోచిస్తున్నారని వినికిడి. వారు మిమ్మల్ని సంప్రదిస్తే మీ మద్దతు కోరితే ఇస్తారా?**

ప్రస్తుతానికి నేను ఏ రాజకీయ పార్టీలో లేను కాబట్టి ఫలానా పార్టీకి నా మద్దతు ఇస్తాను అని చెప్పలేను. కాని అన్ని పార్టీల్లో నా మద్దతుదారులు, శ్రేయోభిలాషులు ఉన్నారు. వాళ్లందరికీ టికెట్ తెచ్చుకునే సత్తా మరియు గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి. పార్టీలు ఏవైనా వారికి వ్యక్తిగతంగా మంచి పేరు, ప్రజా సేవలో ఉన్నారు కాబట్టి వారికి నా మద్దతు ఖచ్చితంగా ఉంటుంది. వారు గెలుస్తారు కూడా! వారంతా భవిష్యత్తులో నాతో పాటు హుజురాబాద్ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతారు.

# కరీంనగర్ పట్టణంలో ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో సంవిధాన్ బచావో ర్యాలీ..




- రాష్ట్ర వ్యాప్తంగా ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో భారత్ సంవిధాన్ బచావో ర్యాలీలు..రాజ్యాంగం పై జరుగుతున్న దాడులను విద్యార్థులకు వివరిస్తాం.. - రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు ఎడవల్లి వెంకటస్వామి
- దేశవ్యాప్త కులగణన కోసం బిజెపి కేంద్ర ప్రభుత్వ మెడలు వంచిన రాహుల్ గాంధీ
- బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీల వర్గాల అభివృద్ధి కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీ...




**కరీంనగర్ టౌన్, జూన్ 20(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా మాజీ ఎన్.ఎస్.యు.ఐ ఉపాధ్యక్షులు మహ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో నేడు కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సంవిధాన్ బచావో ర్యాలీ కార్యక్రమానికి రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు ఎడవల్లి వెంకటస్వామి ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్.ఎస్.యు.ఐ కార్యకర్తలు ఇందిరా చౌక్ నుండి సివిఆర్ఎన్ రోడ్డు మీదుగా కోర్టు చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున భారత్ సంవిధాన్ బచావో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి మాట్లాడుతూ.. దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టి అట్టడుగు వర్గాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి దేశవ్యాప్తంగా కులగణన చేపట్టడానికి పోరాటం చేసి విజయం సాధించిన లోక్ సభ ప్రతిపక్ష నేత జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీకి మరియు ప్రజా పాలన ప్రభుత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఎన్ ఎస్ యు ఐ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేయడం జరిగిందని అలాగే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుండి రాజ్యాంగంపై జరుగుతున్న దాడులపై విద్యార్థులకు వివరిస్తూ ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంవిధాన్ బచావో కార్యక్రమంలో భాగంగా వైట్ టీ షర్ట్ మూమెంట్ అనే కార్యక్రమాన్ని తీసుకొని తెల్ల టి షర్టు ధరించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ర్యాలీలు చేపడుతున్నామని ఇందులో భాగంగా నేడు కరీంనగర్ కు రావడం జరిగిందని, ఇందిరా చౌక్ నుండి కోర్టు చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టి అనంతరం ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి కమిటీలు ఇవ్వడంతో పాటు భవిష్యత్తు కార్యాచరణపై అంతర్గతంగా నిర్దేశం చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, కరీంనగర్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పరి విశాల్, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు సాయి, ప్రశాంత్, జియా ఉల్లా, బిస్మి, విక్రం, అజ్మత్, శివ, అనిల్, సాయిచరణ్, మనోజ్, గట్టు, సమీర్, వెంకట రమణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- పాఠశాలల్లో డ్రాప్ అవుట్‌లను తగ్గించేందుకు కృషి చేయాలి
- విద్యార్థుల సంఖ్య పెంచి, పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలి
- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలి
- ఎప్పటికప్పుడు ప్రైవేటు ఆస్పత్రులపై తనిఖీలు నిర్వహించాలి
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలీవరీలు ప్రోత్సహించాలి
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





**హనుమకొండ, జూన్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం పాఠశాలలో అభివృద్ధి కోసం అందిస్తున్న మౌలిక వసతులను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన శు క్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్ జిల్లా 'దిశా' (జిల్లా అభివృద్ధి సహకార మరియు మానిటరింగ్ కమిటీ) సమావేశంలో పాల్గొన్న దిశా కో-చైర్మన్ డాక్టర్ కడియం కావ్య ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పథకాల పురోగతిపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు అందజేయడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం నిధులను వినియోగించు కోవాలన్నారు. విద్యాశాఖ ద్వారా ప్రభుత్వ బాలికల పాఠశాలలో బాత్ రూమ్ ల నిర్మాణం చేపట్టి, ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు డ్రాప్ అవుట్‌లను తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచి, పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెరిగేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని ఎంపీ సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. డాక్టర్ కోర్సు చేసినవారిని ఆసరాగా చేసుకొని కొందరు వైద్య వ్యాపారం చేస్తున్నారని అన్నారు. ఎప్పుడైన వైద్యం వికటించి ఎవరి ప్రాణాలమీదికైనా వస్తే చూసుకుందాంలే అన్నట్లుగా కాకుండా ఎప్పటికప్పుడు ప్రైవేటు ఆస్పత్రులపై తనిఖీలు నిర్వహించాలని వైద్య అధికారులకు ఎంపీ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలీవరీలు ప్రోత్సహించాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. నార్మల్ డెలివరీలు జరిగేలా గర్భిణులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్‌ను గ్రామ స్థాయిలోనే నిర్వహించాలన్నారు. ట్రాన్స్ జెండర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. వారి పట్ల ఉన్న వివక్షను పోగొట్టేందుకు, వారు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు వారికి సాయం అందించాలన్నారు. గుర్తింపు కార్డులతో పాటు ప్రత్యేక పథకాలను అమలు అయ్యేవిధంగా చూడాలన్నారు. సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలని ఎంపీ సూచించారు. అందుకు అవగాహన కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో వరి సాగుతో పాటు ఇతర ఉత్పత్తులపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అధికారులు ప్రజలకు నేరుగా అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు.

## లక్ష్మాపురంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**యాదాద్రి జూన్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామం శుక్రవారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధుల నుండి మంజూరైన రెండు లక్షల (200000/-)పై చిలుకు రూపాయల చెక్కులను గ్రామ కాంగ్రెసు పార్టీ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి, రామన్నపేట శాసనసభ్యులు వేముల వీరేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డిల సహకారంతో మంజూరైన చెక్కులు బాధితులైన (1)కలిమెర మిర్యాలగూడ వెంకన్న-60000/- వేలు.(2) బజ్జూరి మహేష్ తండ్రి నరసింహా-57500/-లు.(3) కొమ్ము రేఖా తండ్రి క్రిష్ణ - 48000/-లు.(4) భీమగాని సాలయ్య-22500/-ల చెక్కులను లబ్ధిదారులకు అందించామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తుల నవీన్ కుమార్(పల్ల) నివాసంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాచకొండ అనంత చారి, మెండే కృష్ణా, దాసరి మల్లేష్, నాలికే సంజీవ,బత్తుల శివ, దిండు శ్రావణ్, బత్తుల గిరి ముఖి,తదితరులు పాల్గొన్నారు.



## 56వ డివిజన్ భాగ్యనగర్‌లో రచ్చబండ సమావేశం...





**కరీంనగర్, జూన్20(పీసీడబ్ల్యూ న్యూస్):** నగర పశ్చిమ జోన్లోని 56 వ డివిజన్ మరియు 37వ డివిజన్ శక్తి కేంద్రం ఇన్చార్జీలు ఏన్నం ప్రకాష్, వరాల దేవేందర్ ఆధ్వర్యంలో శనివారం భాగ్యనగర్ లో రచ్చబండ సమావేశం నిర్వహించారు, సమావేశముఖ్య అతిథి శానగొండ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీ 11 సంవత్సరాల సుపరిపాలనలో భారతదేశం ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా, వేగంగా అభివృద్ధి చెందుతూ దేశ ప్రజలకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్న మోడీకి భారత ప్రజలు జేజేలు పలుకుతున్నారని తెలిపారు, పశ్చిమ జోన్ మాజీ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించి ,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ సర్కార్ విఫలమైందని అన్నారు, ఎన్నం ప్రకాష్ మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవలని బూత్ స్థాయి నుండి కార్యకర్తలు కష్టపడి పని చేయాలని తెలిపారు సమావేశంలో సీనియర్ కార్యకర్తలు బండారీ శ్రీనివాస్, కొంగల రాజిరెడ్డి, పాశం నరసింహారెడ్డి, బూత్ అధ్యక్షులు గోలి సత్యనారాయణ రెడ్డి, గాదగోని రమేష్, ఆకారపు శ్రీనివాసరెడ్డి, దేవేందర్ రెడ్డి, రాజు, మెరుగు పరశురాము, వంగల రవీందర్, ముదిగంటి ప్రవీణ్, కుసుంబ ఆదర్శ్, మురళి మనోహర్, తాడూరి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా యోగా డేను నిర్వహించిన పాఠశాల విద్యార్థులు



**తొర్రూరు ప్రతినిధి, జూన్20(పీసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని కంటేయ పాలెం రోడ్ లో గల సెయింట్ సావియో పాఠశాల యందు శుక్రవారం యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులచే ఘనంగా యోగా నిర్వహించారు. పాఠశాలలోని ప్రిన్సిపాల్ సీయో నల్ల రవీంద్రనాథ్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ యోగ అనేది మానసిక ప్రశాంతత కొరకు, మనసు ఉల్లాసంగా శరీర బాధలను మరిచిపోయే విధంగా ఇది ఒక మంచి వ్యాయామంగా పనిచేస్తుందని అన్నారు. నాటి కాలంలో ప్రతి ఒక్కరు కూడా వ్యాయామం చేస్తూ తెలియకుండానే వారు చేసే పనిలో ఎలాంటి వాహనాలు లేకుండా కాలినడక వెళ్లి అన్ని పనులు చేసుకొని తిరిగి ఇంటికి చేరుకునేవారు. మారుతున్న కాలానికి ఏ చిన్న పని చేయాలన్న వాహనాలకు అలవాటు పడి వ్యాయామం అనే పదాన్ని మరిచిపోతున్నారు అని గుర్తు చేశారు. తమ పిల్లలకు ఇంట్లోనే అన్ని రకాల పనులను నేర్పిస్తూ ఎలాంటి వాహనాలు ఇవ్వకుండా కాలినడకన వెళ్లి వచ్చే పనులను తల్లిదండ్రులు నేర్పిస్తే అన్ని రకాలుగా శారీరక దృఢత్వాన్ని కలిగి శరీరంలో ఎలాంటి వ్యాధులు రాకుండా ఉల్లాసభరితంగా ఆరోగ్య వంతులుగా ఉంటారని పాఠశాల ప్రిన్సిపల్ పేర్కొన్నారు. చిన్ననాటి నుండి వారి పిల్లలకు తల్లిదండ్రులు యోగాసనాలు నేర్పిస్తూ ఉంటే ఎంతో ప్రయోజకుడిగా ఎదుగుతాడని అన్నారు. ఈ కార్యక్రమం పి ఈ టి సోమన్న ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలు ప్రారంభించారు. యోగ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

- జిల్లాలో 73129 మంది రైతుల ఖాతాల్లో రూ.75 కోట్ల 13 లక్షల రైతు భరోసా నిధులు జమ
- ప్రభుత్వం విడుదల చేసిన రైతు భరోసా నిధులతో రైతుల్లో ఆనందం

**ములుగు జిల్లా, జూన్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది 2025 వానాకాలం లో సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ నిధుల ద్వారా విత్తనాలు ఎరువులు ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు ఈ విధంగా సాగుకు ముందు పెట్టుబడి సాయంగా రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు జిల్లాలో 2025 సంవత్సరం వానాకాలం సీజన్ కు గానూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం సోమవారం నుంచి ప్రారంభించింది ఎకరానికి సంవత్సరం కు 12 వేల రూపాయల చొప్పున వానాకాలం 2025 సీజన్ కు 6 వేల రూపాయల చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది జిల్లాలో ఇప్పటి వరకు జూన్ 20 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు 73129 మంది రైతుల ఖాతాల్లో రూ.75 కోట్ల 13లక్షల నిధులు విజయవంతంగా జమయ్యాయని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు వానాకాలం 2025 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు జూన్ 20 ఉదయం 10 గంటల వరకు జిల్లాలో వానాకాలం 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది మొత్తం 9 మండలాల నుంచి 86273 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందేందుకు అర్హులుగా గుర్తించబడ్డారు ఇందుకోసం 103 కోట్ల 70 లక్షల రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా కాగా ఇప్పటి వరకు 73129 మంది రైతులకు 75 కోట్ల 13 లక్షల రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి ఈ కార్యక్రమం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని వ్యవసాయ అధికారులు మరియు బ్యాంకర్లు సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు ఏటూరునాగారం మండలంలో



6247 మంది రైతులకు 6 కోట్ల 19 లక్షల రూపాయలు గోవిందరావుపేట మండలంలో 6021 మంది రైతులకు 6 కోట్ల 54 లక్షలు కన్నాయిగూడెం మండలంలో 4399 మంది రైతులకు 4 కోట్ల 12 లక్షలు మంగపేట మండలంలో 8949 మంది రైతులకు 11 కోట్ల 35 లక్షల రూపాయలు తాడ్వాయి మండలంలో 6306 మంది రైతులకు 7 కోట్ల 41 లక్షల రూపాయలు వెంకటాపురం మండలంలో 7150 మంది రైతులకు 6 కోట్ల 92 లక్షల రూపాయలు వాజేడు మండలంలో 7665 మంది రైతులకు 6 కోట్ల 92 లక్షల రూపాయలు ములుగు మండలంలో 16257 మంది రైతులకు 15 కోట్ల 53 లక్షల రూ.లు వెంకటాపూర్ మండలంలో 10135 మంది రైతులకు 10కోట్ల 11 లక్షల రూపాయలు రైతు భరోసా నిధులు వారి ఖాతాలలో జమ కావడం జరిగిందని తెలిపారు ప్రారంభంలోనే పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందజేసిన ఈ నగదును జిల్లాలను రైతులు విత్తనాలు ఎరువులు కొనుగోలుకు వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# నాంచారిమడురు గ్రామంలో 12 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన





- ప్రతి గ్రామానికి మౌలిక వసతులే అభివృద్ధి బాట అన్నారు ఎమ్మెల్యే

**తొర్రూర్ ప్రతినిధి, జూన్ 20(పీసీడబ్ల్యు న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని నాంచారిమడురు గ్రామంలో, సి ఆర్ ఆర్ నిధుల నుండి మంజూరైన 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైన్ పనుల ప్రారంభానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు. అభివృద్ధి పనుల ప్రారంభంతో గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ నాంచారిమడురు గ్రామ ప్రజలు చాలా కాలంగా బేసిక్ సదుపాయాల కొరతను ఎదుర్కొంటున్నారు. ఈ సీసీ రోడ్డు మరియు డ్రెయిన్ నిర్మాణం గ్రామ ప్రజల దైనందిన జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకువస్తుంది. రాకపోకలు సులభంగా మారడమే కాకుండా, పారిశుధ్యం మెరుగవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ, మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం కట్టుబడి ఉంది. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి న్యాయం జరిగేలా నా శ్రమ కొనసాగుతుంది, అని ఎమ్మెల్యే తెలిపారు.గ్రామస్తులు అభివృద్ధి పనుల ప్రారంభానికి హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పనులు త్వరగా పూర్తై ప్రజలకు లాభపడాలని ఆశాభావం వ్యక్తమయ్యింది..

# నిట్ ఫలితాల్లో పాలకుర్తి విద్యార్థిని ప్రతిభా ప్రదర్శన

**● రమ్యశ్రీకి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సి రెడ్డిలు ఘన సత్కారం చేశారు**

**తొర్రూర్ ప్రతినిధి,జూన్ 20(పీసీడబ్ల్యు న్యూస్):** పాలకుర్తి. నియోజకవర్గానికి చెందిన విద్యార్థిని గద్దల రమ్యశ్రీ జాతీయస్థాయిలో నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలో మెరుగైన ఫలితాలను సాధించి తన ప్రతిభను నిరూపించింది. పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామానికి చెందిన గద్దల రాణి – మలేశం దంపతుల కుమార్తె అయిన రమ్యశ్రీ, మొత్తం 720 మార్కులకు గాను 435 మార్కులు సాధించి జాతీయస్థాయిలో 1,45,996వ ర్యాంకు, ఎస్సీ కేటగిరీలో 6,917వ ర్యాంకు సాధించడం గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆమె విజయాన్ని గుర్తించి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి వ్యక్తిగతంగా రమ్యశ్రీని తమ కార్యాలయానికి పిలిపించుకుని సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ రమ్యశ్రీ వంటి ప్రతిభావంతులే పాలకుర్తి



భవిష్యత్తు. గ్రామీణ ప్రాంతంలో ఎదిగిన విద్యార్థిని జాతీయస్థాయిలో మెరిసి మంచి ర్యాంకు సాధించడం గర్వించదగ్గ విషయం అని అన్నారు. ఆమెకు మా పూర్తి మద్దతు ఉంటుంది. ఏదైనా సాదించాలనుకునే అనే లక్ష్యంతో ముందుకెళ్లే విద్యార్థులకు అన్ని విధాలా తోడుగా ఉండేందుకు సిద్ధంగా ఉన్నాం అని పేర్కొన్నారు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రమ్యశ్రీ సాధించిన విజయం కేవలం ఆమె




కుటుంబానికి కాదు, మా నియోజకవర్గం మొత్తానికి గర్వకారణం. ప్రభుత్వ పాఠశాలల నుంచే ఎన్నో మెరిసే నక్షత్రాలు వెలుగుతున్నాయి. రమ్యశ్రీ సాధించిన విజయాన్ని మరెన్నో విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు నాయకుల పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. రమ్యశ్రీ ఆశయాన్ని నెరవేర్చే దిశగా తాను కృషి చేస్తానని తెలిపారు..

## రోడ్డు భద్రత నియమాలను పాటించాలి



**పాపన్నపేట జూన్ 20 (పీసీడబ్ల్యు న్యూస్):** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్, ఏఎంవీఐ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రైవేటు పాఠశాలల బస్సులను తనిఖీ చేశారు. నార్సింగి, పాపన్నపేటలో కలిపి మొత్తం ఐదు బస్సులను తనిఖీ చేసి బస్సుల ధ్రువపత్రాలను పరిశీలించారు. నిబంధనల ప్రకారం అన్ని పత్రాలను సరిగా ఉంచుకోవాలన్నారు. డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.

## వన దుర్గమాతను దర్శించుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే



**పాపన్నపేట జూన్ 20 (పీసీడబ్ల్యు న్యూస్):** ఏడుపాయల వన దుర్గ భవానీ మాతను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. శుక్రవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆమెకు ఆలయ మర్యాదలు ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించగా పూజారులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలతోపాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# రాష్ట్ర సంస్కృతిక సారధి చైర్మన్ డా.వి.వి. వెన్నెల గద్దర్‌ను కలిసిన డా. పిల్లుట్ల స్వామి

**● దళిత బహుజన సంఘాల నాయకులు ● మెదక్ జిల్లాకు గద్దర్ అన్న నామకరణం చేయాలి ● తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన దళిత రత్న డా.ఏర్పుల శ్రీనివాస్.. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు ● పి.ఎస్.పి. ఫౌండేషన్ జాతీయ చైర్మన్ డా.పిల్లుట్ల స్వామి ● రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్రం బొమ్మల మైసయ్య**

**హైదరాబాదు, జూన్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదులోని సాంస్కృతిక సారథి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ వి.వి వెన్నెల గద్దర్ ను కలిసి దళిత బహుజన సంఘాల ద్వారా శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళితరత్న జాతీయ గద్దర్ అన్న అవార్డు గ్రహీత డా.ఏర్పుల శ్రీనివాస్, పి.ఎస్.పి.ఫౌండేషన్ అంతర్జాతీయ చైర్మన్ డా. పిల్లుట్ల స్వామి, మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దళిత రత్న బొమ్మల మైసయ్య, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ డా.వి.వి. వెన్నెల గద్దర్ తో మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ప్రజా హక్కుల కోసం ఉద్యమించిననేత, ప్రజా గాయకుడిగా, అలుపెరుగని పోరాటం



చేసిన సామాజిక ఉద్యమ విప్లవ సూర్యుడు మన గద్దర్ అన్న తనయురాలిగా గద్దర్ అన్న అడుగుజాడల్లో నడుస్తూ సమాజానికి స్ఫూర్తిని నిచ్చేందుకు కంకణ బద్ధులైనందుకు దళిత బహుజన సంఘాల తరఫున ప్రత్యేక అభివందనాలు తెలియజేస్తున్నా మన్నారు, గ్రామీణ ప్రాంతాలలో జానపదాలకు జీవం పోస్తూ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలని జానపద కళల ద్వారా ప్రపంచ స్థాయిలో గొప్ప గుర్తింపును తీసుకొస్తున్న, జానపద ప్రజా గాయకులకు వారి సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక గౌరవ పురస్కారాన్ని అందించుటకు నిర్ణయాలు తీసుకోవాలని, పాటే ప్రాణంగా అరకొర జీతాలు తీసుకుని తెలంగాణ సాంస్కృతిక సారధిలో జానపద కళలను విస్తృతస్థాయిలో ప్రదర్శిస్తూ ప్రభుత్వపరమైనటువంటి సంక్షేమ పథకాలను కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న సాంస్కృతిక కళాసారధులకు మన గద్దర్ అన్న అవార్డ్స్ ని ప్రదానం చేయాలని కోరుతూ,



అంతర్జాతీయ స్థాయిలో కాలికి గజ్జ కట్టి గొంగడి భుజాన వేసుకొని చేతిలో పంచశీల కర్రను పట్టి ప్రజా శ్రేయస్సు కోసం ప్రజా హక్కుల కోసం మహనీయుల ఆశా సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహెూన్నతమైనటువంటి ప్రజా గాయకుడు, ప్రజాయుద్ధనౌక మన గద్దర్ అన్న పేరును మెదక్ జిల్లాకు నామకరణం చేయాలని, జిల్లా కేంద్రాలలో అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ అన్న విగ్రహ ప్రతిష్టాపన చేయాలని ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి దళిత బహుజన సంఘాల ద్వారా మా విన్నపాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి నెరవేర్చాలని దళిత బహుజన సంఘాల నేతలు ఈ సందర్భంగా కోరడం జరిగింది.

## బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**యాదాద్రి జూన్ 20 (పీసీడబ్ల్యు న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చందుపట్ల గ్రామానికి చెందిన బాల్యమిత్రుడు గుర్రం బిక్షపతి ఇటీవల గుండెపోటుతో స్వర్గస్తులయ్యారు. తన కుటుంబానికి అండగా మేమున్నామంటూ జడ్పీహెచ్ఎస్ చందుపట్లలో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించిన చందుపట్ల, బండ సోమవారం, వీరవెల్లి ,గౌస్ నగర్, చీమల కొండూరు గ్రామాలకు చెందిన బాల్యమిత్రులు తన కుటుంబాన్ని పరామర్శించి కుమార్తెల పేరు మీద సుకన్య సమృద్ధి యోజన అకౌంట్లో 56వేల రూపాయలను డిపాజిట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,నరసింహ ,బాలేశ్వర్, గౌరారెడ్డి ,దానయ్య, ఎల్లేశం పాల్గొన్నారు.

# గుర్తూరు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా





**తొర్రూరు ప్రతినిధి,జూన్ 20 (పీసీడబ్ల్యు న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రురు మండలంలోని గుర్తురు గ్రామంలో 10 లక్షలతో సీసీ రోడ్ మరియు డ్రెయిన్ పనులకు శంకుస్థాపన – ప్రతి పల్లెల్లో అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తున్నాం అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రురు మండలంలోని గుర్తురు గ్రామంలో, సి ఆర్ ఆర్ నిధుల ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే సీసీ రోడ్డు మరియు సీసీ డ్రెయిన్ పనుల ప్రారంభానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అధికారులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. గ్రామం అభివృద్ధి బాటలోకి అడుగుపెడుతుండటంతో ప్రజల్లో ఆనందం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ గుర్తురు గ్రామ ప్రజలకు సీసీ,రహదారి, డ్రెయిన్ అవసరం ఎంతో కీలకం. వర్షాకాలంలో కలిగే ఇబ్బందులు, దారుల దుస్థితిని దృష్టిలో పెట్టుకొని, ఈ పనులకు నిధులు మంజూరు చేయించాం. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శనంలో గ్రామీణ తెలంగాణను అభివృద్ధి బాటలోకి తీసుకువస్తున్నాం. పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాను," అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజలు ఈ శంకుస్థాపనపై హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమం గ్రామం రోడ్డుమీదకు కాదు, అభివృద్ధి మార్గంపైకి ప్రవేశించిన దిశగా గ్రామస్థులు భావన వ్యక్తం చేశారు.

## మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలి

**కేసముద్రం జూన్ 20 (పీసీడబ్ల్యు న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ ఆర్గనైజింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీగా ఏర్పడినప్పటి నుంచి పాలన గాడి తప్పిందన్నారు. ఫుల్ టైం కమిషనర్ లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. విలీన గ్రామాలలో వీధిలైట్లు వెలగక పోవడంతో బయటకు రావాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు పడకుండా పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు స్పందించి సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 100 సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శాఖ మహాసభలు జూన్ 21 నుండి 29 వరకు జరుగుతాయని, జూన్ 30న మున్సిపాలిటీ కేంద్రంలో మండల మహాసభ జరుగుతుందని,ఈ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం సిపిఐ నాయకులు కాసు సాయిచరణ్, ఎస్కే ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.



## 4 కేజీల కణితిని తొలిగించిన నిర్మల ఆసుపత్రి వైద్యులు



**యాదాద్రి జూన్ 20 (పీసీడబ్ల్యు న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని నిర్మల ఆసుపత్రిలో జమీలపేట గ్రామానికి చెందిన రాణి అనే మహిళకు 4 కేజీల కణితిని డాక్టర్ ప్రశాంత్ కుమార్ ,డాక్టర్ మధు కుమార్, డాక్టర్ ఆర్.దివిజ ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స చేసి కణితిని తొలిగించారు. ఆపరేషన్ అనంతరం రాణి కుటుంబ సభ్యులు నిర్మల హాస్పిటల్ వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు .

## వీరేశం కుమార్తె పుట్టినరోజు వేడుకలు

**యాదాద్రి జూన్ 20 (పీసీడబ్ల్యు న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గుండ్లపల్లి గ్రామం నివాసీ వీరేశం కుమార్తె పుట్టినరోజు వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , మాజీ డిసిసిబి చైర్మన్, మాజీ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

